జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 | సంచిక 197 | హైదరాబాద్, మే 05 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## నందమూరి బాటలో చంద్రశేఖరుడు..!

హైదరాబాద్, మే 04, ప్రజాపాలన ప్రతినిధి:కేసీఆర్ కి ఎన్టీయార్ కి కొన్ని పోలికలు ఉన్నాయి. ఇద్దరికీ అపరిమితమైన ఆత్మవిశ్వాసం ఉంది. ఇద్దరికీ తెలుగు భాష మీద మమకారం ఉంది. ఇద్దరికీ మొండితనం నిండుగా ఉంది. ఇద్దరీ కుటుంబం అంటే విపరీతమైన ప్రేమ. ఎన్టీయార్ అల్లుళ్ళను పోషించాడు. కేసీఆర్ కొడుకు, కూతురుకి పార్టీలో పెద్ద పీట వేశాడు. ఇలా చాలానే చెప్పుకోవచ్చు. అయితే ఎన్టీయార్ లో లేనిది కేసీయార్ లో ఉన్నది రాజకీయ చతురత. కానీ ఒక్కోసారి ఆ చాణక్యాన్ని మొండితనం వెనక్కి తోసేస్తుంది. అందుకే కేసీఆర్ ఆ సమయాన తీసుకునే నిర్ణయాల మీద కూడా వాటి ప్రభావం పడుతుంది.కేసీఆర్ కి ఈటల రాజేందర్ ఒక సోదర సమానుడు అనవచ్చు. లేక పెద్ద కుమారుడు అని కూడా భావించవచ్చు. తెలంగాణా మలి విడత ఉద్యమంలో ఈటల వంటి వారి పాత్ర ఎవరూ కాదనలేనిది. ఇక ప్రత్యేకించి ఈటల బీసీ వర్గానికి చెందిన నాయకుడు. పైగా కేసీఆర్ లాగానే మంచి మాటకారి. మాస్ పల్స్ తెలిసిన లీడర్ . తానున్న చోట అపజయం అన్న మాట లేకుండా వరుసగా గెలుస్తున్న నేత. ఇక కేసీఆర్ క్యాబినెట్ లో ఆర్థిక మంత్రిగా ఆరోగ్య మంత్రిగా కీలకమైన శాఖలను నిర్వహించి తన సత్తా చాటుకున్నాడు, సమర్థుడిగా గుర్తింపు పొందాడు. అటువంటి ఈటల మీదకేసీఆర్ యాక్షన్ అంటే గులాబీ పాటీకి ఈటె ముల్లు లాంటిదే అన్న చర్చ అయితే ఉంది. టీఆర్ ఎస్ పేరు చెప్పుకుంటే కొందరు అతి ముఖ్య నేతలు గుర్తుకువస్తారు. వారిలో దివంగతుడైన నాయని నరసింహారెడ్డి ఒకరు, ఇక ఉన్న వారిలో ఈటల, హరీష్ రావు వంటి వారు కేసీఆర్ వెన్నంటి ఉన్నారు. ఉద్యమం ఒక ఊపు రూపూ వచ్చాక మిగిలిన వారంతా వచ్చి చేరారు. కానీ ఈటల ఆది నుంచి ఉన్నాడు. తమ మార్గం దుర్గమం అని తెలిసి కూడా ఆయన కేసీఆర్ ని నమ్మి నడిచాడు. ఆ మధ్యన స్వయంగా ఈటల చెప్పుకున్నట్లుగా టీయారెస్ ఓనర్లలో ఆయన కూడా ఉన్నారు. అలాంటిది నీ పాత్ర ఇంతటితో సరి అని బయటకు పంపితే అసలు ఊరుకునే రకం కాదు ఈటెల. ఇంతకాలం టీయారెస్ ని విడిచి వెళ్ళిన నాయకులు వేరు, అలాగే కేసీఆర్ తో విభేదాలు పెట్టుకుని పోయిన వారు వేరు. ఈటల అలాంటి వారు కారు, ఆయన తాను గుంపుపో గోవిందంగా ఉండడానికి ఇష్టపడరు, అలాని ఏదో ఒక పార్టీలో సర్దుకుపోరు. తనకు ఉన్న రెండు దశాబ్దాల అనుభవంతో టీయారెస్ పునాదులే పెకిలించే నైపుణ్యం కూడా ఆయనకు ఉంది. టీయారెస్ లో విభేదాలు నివురు గప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ సమయాన ఈటల కనుక బయట ఉంటే గులాబీ అద్దాల మేడకు ఇబ్బందే సుమా అంటున్నారు. మొత్తానికి ఈ సీన్లు చూస్తూంటే 1980 దశకం చివరలో ఎన్టీయార్ బడా నాయకులు మంత్రులను బయటకు పంపించిన వైనం, ఆయన ఆయన పడ్డ రాజకీయ కష్టాలు గుర్తుకు వస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో

## ప్రశ్నిస్తే...అంతే సంగతులా..?

### నరేంద్ర నుంచి రాజేంద్రుడు వరకు



హైదరాబాద్,మే 04, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తనను ధిక్కరించిన వారిని ఎవరినీ స్పేర్? చేయరు. ఆయన ఉద్యమకాలం నుంచి అంతే. ఉద్యమం ద్వారా తెలంగాణ వస్తుందో రాదో అని తెలిసినా ఆరోజు తన నుంచి అనేక మంది దూరమయ్యారు. దానికి కారణం ఆయనను ధిక్కరించడమే. ఇక అధికారంలోకి వస్తే కేసీఆర్? ఊరుకుంటారా? అది అసాధ్యం. తాను పెద్దల వద్ద ఎంత అణుకువ పాటిస్తారో దానినే కేసీఆర్? కోరుకుంటారు. ధిక్కార స్వరాన్ని విన్పించడాన్ని సహించరు.కేసీఆర్ కు అత్యంత సన్నిహితులమని చెప్పుకుని తిరిగే వారు చాలా తక్కువ. రాజకీయ జేఏసీ ఛైర్మన్? ను చేశారు. కోదండరామ్? ను ఉద్యమకాలంలో కేసీఆర్? పొగిడినట్లు ఎవరూ పొగిడి ఉండరు. ఉద్యమమంతా ఆయనను అడ్డం పెట్టుకుని నడిపి రాష్ట్రాన్ని సాధించారు. ఆ తర్వాత కోదండరామ్? ను పూర్తిగా దూరం పెట్టేశారు. విజయశాంతిని తన సొంత చెల్లెలని ఆదరించారు. ఇంటికి వెళ్లి రాఖీ కట్టించుకున్నారు. ఎంపీని చేశారు. కట్? చేస్తే విజయశాంతిని కేసీఆర్? పక్కన పెట్టేశారు.ఇక స్వామి గౌడ్? విషయంలోనూ అంతే. స్వామిగౌడ్? ను అందలం ఎక్కించారు. ఆయనను ఎమ్మెల్సీని చేసి మరీ శాసనమండలి ఛైర్మన్? ను చేశారు. ఉద్యోగ సంఘాల నేతగా ఎదిగిన స్వామిగౌడ్? ను కూడా అనేక సందర్భాల్లో కేసీఆర్? పొగిడారు. కానీ అదే సమయంలో రెండోసారి పక్కన పెట్టేశారు. ఇక కొండా దంపతుల విషయాన్ని తీసుకున్నా అంతే. కొండా దంపతులు ఎవరు అవునన్నా కాదన్నా జిల్లా రాజకీయాల్లో ప్రభావం చూపుతారు. కానీ హరీశ్? రావుతో సన్నిహితంగా ఉంటున్నారన్న ఏకైక కారణంతో వారికి టిక్కెట్? కూడా ఇవ్వలేదు. దీంతో వారంతట వారే బయటకు వెళ్లిపోయారు.కాంగ్రెస్? నుంచి వచ్చిన డి.శ్రీనివాస్? కు తొలుత కేబినెట్? పదవి ఇచ్చారు. ఆతర్వాత రాజ్యసభ పదవి ఇచ్చారు. అనంతరం పార్లమెంటు ఎన్నికల తర్వాత ఆయనను పట్టించుకోలేదు. ఇక తాజాగా ఈటల రాజేందర్? దీ అదే పరిస్థితి. ఉద్యమ కాలం నుంచి తన వెంటే ఈటల రాజేందర్? ను కేసీఆర్? తిప్పుకున్నారు. టీఆర్?ఎస్? శాసనసభ పక్ష నేతగా చేశారు. రెండు దఫాలు మంత్రిని చేశారు. ఒకసారి కీలమైన ఆర్థిక శాఖ, మరోసారి వైద్య ఆరోగ్యశాఖ కట్టబెట్టారు. కానీ తన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్న ఈటలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. అందుకే కేసీఆర్? ప్రేమించినా, ద్వేషించినా అంతేనని, ఆయనతో అంటీముట్టనట్లుగా ఉండటమే మేలన్న కామెంట్స్ పార్టీలో విన్పిస్తుండటం విశేషం



## కేవలం ఆన్‌లైన్ క్లాసులే అయితే స్కూళ్లు ఫీజులు తగ్గించాల్సిందే: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: కరోనా కారణంగా గతేడాది నుంచి స్కూళ్లన్నీ ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహిస్తున్న సంగతి తెలుసు కదా. సాధారణ స్కూలు తరగతులతో పోలిస్తే ఈ ఆన్‌లైన్ క్లాస్‌ల నిర్వహణ తల్లిదండ్రులకు భారంగా మారింది తప్ప స్కూళ్లకు ఇంకా ఖర్చు తగ్గించింది. అయినా కూడా ఫీజులు విషయంలో ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లు వెనక్కి తగ్గలేదు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. కేవలం ఆన్‌లైన్ క్లాసులే అయితే కచ్చితంగా ఫీజులు తగ్గించాల్సిందే అని స్పష్టం చేసింది. ఆన్‌లైన్ క్లాస్‌ల కారణంగా స్కూలు నిర్వహణ ఖర్చులు తగ్గాయి కాబట్టి ఆ ప్రయోజనాన్ని తల్లిదండ్రులకు బదిలీ చేయాలని అత్యున్నత న్యాయస్థానం చెప్పింది.కొవిడ్ కారణంగా వాళ్లు పడిన ఇబ్బందులను స్కూలు యాజమాన్యాలు అర్థం చేసుకోవాలని, ఆమేరకు వారికి ఉపశమనం కలిగించాలని ఆదేశించింది. విద్యార్థులకు అందించని వసతులకు కూడా ఫీజులు వసూలు చేయడం లాభార్జనే అవుతుందని, అది మానుకోవాలని హితవు పలికింది. ఇక గతేడాది లాక్‌డౌన్ కారణంగా చాలా కాలం స్కూళ్లు తెరవలేదు. దీని కారణంగా పెట్రోల్/డీజిల్, కరెంటు, నిర్వహణ ఖర్చు, నీటి ఛార్జీలు, స్టేషనరీ ఛార్జీలు వంటివి మిగిలిపోయాయి. వీటిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.

## జర్నలిస్టులను కూడా ఫ్రంట్‌లైన్ వర్కర్లుగా గుర్తిస్తున్నాం

### కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి లవ్ అగర్వాల్ వెల్లడి



ఖమ్మం మే 4 (ప్రజాపాలన ప్రతినిధి) దేశంలో కరోనా సెకండ్ వేవ్ వ్యాప్తి ఆందోళన కల్గిస్తోంది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ నియంత్రణ ఛాయలు పాటించాలని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి లవ్ అగర్వాల్ కోరారు. జర్నలిస్టులను కూడా ఫ్రంట్‌లైన్ వర్కర్లుగా గుర్తిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఆయా రాష్ట్రాలు అప్రమత్తత పాటిస్తూ నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. 12 రాష్ట్రాల్లో లక్షకు పైగా క్రియాశీలక కేసులు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, అసోం, బీహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, పశ్చిబెంగాల్‌లో తాజాగా కేసులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 22 రాష్ట్రాల్లో పాజిటివిటీ రేటు 15 శాతంగా ఉందని వెల్లడించారు. ఇప్పటికే 12 రాష్ట్రాల్లో కరోనా మూడో విడత వ్యాక్సినేషన్ ప్రారంభమైందని, 18 – 44 వయస్సు ఉన్న 20 లక్షల మందికి టీకాలు అందాయని పేర్కొన్నారు.

## కూలిన మెట్రో రైలు వంతెన.. 13 మంది దుర్మరణం

మెక్సికో ,మే 04, ప్రజాపాలన ప్రతినిధి: మెక్సికో నగరంలో సోమవారం రాత్రి ఘోర ప్రమాదం జరిగింది. మెట్రో రైలు వంతెన ప్రమాదవశాత్తు కూలిపోవడంతో రైలు బోగీలు కిందపడిపోయాయి. ఈ ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 70 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మెట్రో రైలు వంతెన కింద ఉన్న పలు వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. ఘటనాస్థలిని మెక్సికో సిటీ మేయర్ క్లాడియా షీన్‌బౌం పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్నిమాపక దళాలు సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని మేయర్ అధికారులను ఆదేశించారు.



**భారీగా పెరిగిన చిరుధాన్యాల అమ్మకం**

(వివరాలు 2లో...)

## జేఈఈ మెయిన్స్ పరీక్షలు వాయిదా



న్యూఢిల్లీ,మే 4 (ప్రజాపాలన ప్రతినిధి) కరోనా తీవ్రత దృష్ట్యా మరో జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష వాయిదా పడింది. జేఈఈ మెయిన్స్ 2021 పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) మంగళవారం ప్రకటించింది. మే 24, 25, 26, 27, 28 తేదీల్లో నిర్వహించాల్సిన మెయిన్స్ పరీక్షలను వాయిదా వేస్తున్నామని తెలిపింది. ఏప్రిల్ సెషన్ కూడా వాయిదా పడిన విషయం తెలిసిందే. కరోనా విజృంభణ నేపథ్యంలో ఏప్రిల్ 27, 28, 30 తేదీల్లో జరగాల్సిన జేఈఈ మెయిన్స్ పరీక్షలను కూడా వాయిదా వేశారు.

## టీఆర్ఎస్‌లో అంతా స్క్రిప్ట్ ప్రకారమే...: ఈటల



కరీంనగర్,మే 4 (ప్రజాపాలన ప్రతినిధి) టీఆర్ఎస్‌లో అంతా స్క్రిప్ట్ ప్రకారమే మాట్లాడుతారని.. రాసిచ్చింది మాట్లాడటం తప్ప సొంతంగా మాట్లాడే అధికారం ఎవ్వరికీ లేదని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం ఈటల ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. ఇరవై ఏళ్లలో టీఆర్ఎస్ పార్టీలో చాలా చూశానని.. అందరి లిస్ట్ నా దగ్గర ఉందని.. మంత్రులుగా కాకుండా.. మనుషులుగా మాట్లాడాలని హితవు పలికారు. కనీసం ఆ మంత్రులకు అయినా ఇకనుంచి కేసీఆర్ గౌరవం ఇవ్వాలని కోరుతున్నానని, ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ ఇస్తారని ఆశిస్తున్నానని ఈటల రాజేందర్ తెలిపారు.

**కేటీఆర్ సీఎం అభ్యర్థిత్వాన్ని స్వాగతించా..**

"ఎవరి గురించి కామెంట్ చేయను.. నన్ను ఈ స్థానంలోకి తీసుకొచ్చింది టీఆర్ఎస్, సీఎం కేసీఆర్.. టీఆర్ఎస్‌కి వ్యతిరేకంగా పని చేయలేదు.. మంత్రి కేటీఆర్ సీఎం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించలేదు.. స్వాగతించా... నాపై కక్ష సాధించడం సరికాదు.. ఎవరి మాటలపై స్పందించను.. నాతో ఎవరేం మాట్లాడారో తెలుసు.. సీఎం అహంకారంపై మంత్రులే మాట్లాడారు.. సీఎంకు ఇంత అహంకారం ఉంటదా అని వారే అన్నారు" అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.






# రైతులకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి



గుమ్మడిదల, మే 04, ప్రజాపాలన ప్రతినిధి:గుమ్మడిదల మండల కేంద్రం గ్రామంలో సర్వే నెంబర్ 109 లో గతంలో పేద రైతులకు పట్టాలు ఇచ్చిరని, వాళ్లకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇప్పటివరకు ఇవ్వకపోవడంతో మండల సర్వేయర్ పేద రైతులకు ఇబ్బందులు పెడుతూ పెత్తందారులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ అక్రమాలకు పాల్పడుతున్న నిరసిస్తూ గుమ్మడిదల తాహాశిల్దార్ కార్యాలయం ముందు కెవిపిఎస్ దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ గుమ్మడిదల మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 109 లో గత అనేక సంవత్సరాల కింద గ్రామంలోని ఎస్సి బిసి లకు ప్రభుత్వ భూములు అసైన్మెంట్ పట్టాలు ఇచ్చిరని, ఎస్సీ బీసీలు ఇప్పటివరకు లో ఆ భూముల్లో రైతులు పొజిషన్ లో ఉ ండి పంటలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పట్టా పాస్ పుస్తకాలు అందరికి ఇచ్చినప్పటికీ వీరికి మాత్రం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కొత్త పట్టా పాస్ పుస్తకాలు రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్న రైతుబంధు రైతు భీమా వంటి అమలు కాక ఇక్కడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు చుట్టూ ఎంత తిరిగిన పట్టించుకునే నాధుడే లేరని వారు వాపోయారు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎస్సీ బీసీలు తీవ్రంగా నష్టపోతున్నా రని, తక్షణమే కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలోనే 503 సర్వే నెంబర్లు తుంకి పెంటయ్య తాతలు ముత్తాతల నుండి ఎకరా 38 గుంటల భూమిని సాగు చేసుకున్నా రు 72 వరకు రెవెన్యూ రికార్డులు ఉన్నప్పటికీ 73 తర్వాత రికార్డుల్లో ముప్పై మూడు గంటలు మాత్రమే పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని ఇంకా ఎకరాల ఎనిమిది గంటల భూమిని రికార్డులో రెవెన్యూ అధికారులు ఎక్కించట్లేదని,రికార్డ్ లో ఉన్న భూమిని సరిచేయాలి అని చెప్పి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది అన్నారు ఇప్పుడు ఆ భూమిని సైతం రోడ్డు వెడల్పు తీసుకుంటామని భూమి ఉన్నప్పటికీ దాన్ని వదిలి దళితుల భూమి తీసుకోవడం దారుణమని వారు అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నిరుపేద దళిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు మండలంలో భూ సమస్యలు పెద్దఎత్తున ఉన్నాయని,మండలం లో సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ సంవత్సరాలు నెలలు గడుస్తున్నా సర్వేర్ పట్టించుకోవడంలేదని, సర్వే చేయమని అడిగితే డబ్బులు అడుగుతున్నాడని, ఆరు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్న రైతుల సర్వే చేయకుండా రెండు మూడు రోజుల్లో దరఖాస్తు చేసుకున్న పెత్తందార్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు సర్వే చేస్తున్నాడని అవినీతి అక్రమాలకు పాల్పడుతు న్నారని,వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం దేవాదాయ భూముల విచారణ జరగడం కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ అసైన్మెంట్ దేవాదాయ అన్ని రకాల ప్రభుత్వ మీద విచారణ జరపాలని డిమాండ్ చేశారు కబ్జాలకు గురైనా ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు అప్పుడే ప్రభుత్వం యొక్క వృద్ధి కనిపిస్తుందని అన్నారు ధర్నా అనంతరం డిప్యూటీ తాహాశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ బిఎస్పి జిల్లా కార్యదర్శి రమేష్ ఎమ్మార్పీఎస్ మాల మహానాడు అంబేద్కర్ సంఘాలు బాధిత రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వర్షాకాలం ప్రారంభంకల్లా దీప్తిశ్రీ నగర్ నాల పనులను పూర్తి చేయాలి: ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనిలో చేపట్టిన వరద ముంపు నాల పనులను స్థానిక ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ చందానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డితో కలిసి పరిశీలించారు. .నాల పనులను వర్షాకాలం వచ్చేసరికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాల పునరుద్ధరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని. వార్షాకాలం వచ్చేలోగా నాలా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. వరదలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాలలో వరద ముంపు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ అధికారులు ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ శ్రీకాంత్, డిఈ రుపదేవి, ఏఈ అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల చెర నుండి కెమికల్ కుంటను కాపాడండి

### మత్స్యపారిశ్రామిక సహకార సంఘం విజ్ఞప్తి



బెల్లంపల్లి మే 2 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణం లోని మెడికల్ కాలేజ్ భవనం వెనక భాగాన ఉన్న కెమికల్ కుంటను కబ్జాదారుల కబంధహస్తాల నుండి కాపాడాలని బెల్లంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.మంగళవారం సంఘ సభ్యులు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణానికి నూతనంగా వస్తున్న బైపాస్ రోడ్డు ఆనుకొని ఉన్న మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న కెమికల్ చెరువును స్థానిక భూ ఆక్రమణ దారులు రాత్రికి రాత్రే సిమెంట్ పోల్స్ పాతి పెన్సింగ్ వేస్తూ ఆక్రమిస్తున్నారని అట్టి ఆక్రమణదారుల నుండి మా చెరువును కాపాడాలని స్థానిక అధికారులకు వాళ్లు విజ్ఞప్తి చేశారు. శనివారం రోజున మేడే కావడం తెల్లవారి ఆదివారం కావడం ప్రభుత్వ అధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో కబ్జాదారులు రాత్రింబవళ్ళు భూ ఆక్రమణకు పాల్పడ్డారని దీని విషయమై సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు స్థానిక రెవెన్యూ, మున్సిపల్, అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు., ఈ విషయమై ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కూడా చొరవ తీసుకొని మా చెరువు మాకు అప్పగించాలని కోరారు.

# ఘనంగా వి. ప్రతాప్ రెడ్డి వర్ధంతి





జిన్నారం/ ఐడిఏ బొల్లారం,మే 04, ప్రజాపాలన ప్రతినిధి: బొల్లా రం గ్రామ మాజీ సర్పంచ్ మరియు జిన్నారం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు స్వర్గీయ వి.ప్రతాప్ రెడ్డిగారి 19వ వర్ధంతిని పురస్కరిం చుకుని ప్రతాప్ రెడ్డి కుటుంబం సభ్యులు వేర్వేరు గా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు, ఈ సంద ర్భంగా ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేశారు. ఈకార్యక్ర మంలో మాజి జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి,,ఆయన కుమారుడు 13 వ వార్డు కౌన్సిలర్ వి. వేణు పాల్ రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నేత చంద్రారెడ్డి, కౌన్సిలర్లు వారాల గోపాలమ్మ , చంద్రయ్య, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, చక్రపాణి,దిగంబర్,శ్రీను, పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : రంజాన్ పండుగను పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముస్లిం మైనారిటీ సోదరి, సోదరీమణులకు రంజాన్ తోఫా లను పంపిణీ చేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్ టి ఆర్ నగర్ తాజ్ నగర్ లో గల మజీద్ దగ్గర ముస్లిం మైనారిటీ సోదరి, సోదరీమణులకు తెలంగాణ ప్రభుత్వం అందజేసిన రంజాన్ తోఫా ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరి సోదరీమణులు పవిత్రంగా ఉపవాసం ఉండి అందరు బాగుండాలి అని ఉపవాస దీక్షలు చేస్తారని గుర్తు చేశారు. తర్వాత కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ కరోనా సమయంలో ప్రతి ఒక్కరు సోషల్ డిస్టెన్స్ పాటిస్తూ, పలుమార్లు చేతులకు సానిటైజర్ చేసుకోవాలని అలాగే అందరూ ఐకమత్యంగా పండుగ జరుపుకోవాలని చెప్పి అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, బీజేపీ నాయకులు సుబ్రహ్మణ్యం , విట్టల్ , నగేష్, వేణు రెడ్డిలతో పాటుగా మసీదు ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ సలీం, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ షకీల్ పాల్గొన్నారు.

## ఆ భూములు కొల్లగొట్టింది టీఆర్ఎస్ నేతలే:జీవన్‌రెడ్డి



హైదరాబాద్, మే 04, ప్రజాపాలన ప్రతినిధి: దేవరయంజాల్ భూములు కొల్లగొట్టిన వారిలో అంతా టీఆర్ఎస్ నేతలే ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈటల రాజేందర్‌ను దోషిగా చూపడం కోసం అసైన్డ్ భూములపై ప్రభుత్వం విచారణ చేపట్టిందన్నారు.అసైన్డ్ భూముల అన్యాక్రాంతం అయిన వాటిని అన్ని వెలికి తీయాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ వర్గాలు నిరుపేదలు కావడంతో భూములు నిలబెట్టుకోలేకపోయారని జీవన్‌రెడ్డి చెప్పారు.2018లో తీసుకొచ్చిన నూతన పట్టాదారు విధానంతో అసైన్డ్ భూముల మార్పిడి చేశారని జీవన్‌రెడ్డి తెలిపారు.అసైన్డ్ భూముల వ్యవహారంపై ఒక కమిటీ వేస్తానని చెప్పి ఏళ్లు గడుస్తున్నా ఒక్క అడుగు పడట్లేదన్నారు.అన్యాక్రాంతం అయిన అసైన్డ్ భూములను గుర్తించి అసలు పట్టాదారుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని దేవాలయ భూములన్నింటిపై విచారణ జరిపించాలన్నారు.వక్ఫ్‌బోర్డుకు జ్యూడీషరీ పవర్స్ కల్పించాలని జీవన్‌రెడ్డి కోరారు.సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే అన్ని అసైన్డ్ భూములపై విచారణ జరిపించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# భారీగా పెరిగిన చిరుధాన్యాల అమ్మకం

హైదరాబాద్, మే 4, :కరోనా సెకండ్ వేవ్?తో సిటీ జనాల్లో ఆరోగ్యానికి సంబంధించి సెల్ఫ్? అవేర్ నెస్ మరింతగా పెరుగింది. గతేడాది కరోనా, లాక్ డౌన్ నుంచే సిటిజన్లు ఇమ్యూనిటీని పెంచే ఫుడ్?పై ఫోకస్ చేయడం మొదలుపెట్టారు. చాలామంది ఫుడ్ హ్యాబిట్స్ మార్చుకున్నారు. డైలీ మీల్స్?లో న్యూట్రిషనల్ ఫుడ్ తప్పనిసరిగా ఉండేలా చూసుకున్నారు. ఇందులో భాగంగానే మిల్లెట్స్ (చిరుధాన్యాలు) తినడాన్ని ఎక్కువమంది అలవాటు చేసుకున్నారు. గతేడాది నుంచి మిల్లెట్స్?కి డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో కొందరు మిల్లెట్ స్టార్టప్స్‌ను ప్రారంభించేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. గతేడాది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్(ఐఐఎంఆర్)లోని న్యూట్రిహబ్?కి 215అప్లికేషన్ రాగా, ఈ ఏడాది ఒకటిన్నర రెట్లు పెరిగిందని న్యూట్రి హబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి. దయాకర్ రావు తెలిపారు. కరోనాతో జనాల ఫుడ్ హ్యాబిట్స్ మారి మిల్లెట్స్?ను ఎక్కువగా తింటున్నారని..అందువల్లే ఎక్కువ సంఖ్యలో నయా స్టార్టప్స్ పుట్టుకొస్తున్నాయని ఆయన చెప్తున్నారు. మిల్లెట్ స్టార్టప్స్ పై ఇంట్రెస్ట్ ఉన్నవారికి ఐఐఎంఆర్ రెండునెలల పాటు అన్ని అంశాలపై ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు వారికి స్టార్టప్ మొదలుపెట్టడానికి ఫండింగ్ కూడా అందిస్తోంది. కరోనా కారణంగా మూడేళ్లలో జరగాల్సిన వ్యాపారం 6 నెలల్లోనే అవుతోందని మిల్లెట్స్ స్టోర్ రన్ చేస్తున్న నిర్వాహకులు అంటున్నారు. గతేడాది లాక్ డౌన్ టైమ్ నుంచి ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి సిటీలో డిమాండ్ పెరిగింది. ఆర్గానిక్ వెజిటబుల్స్, ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్, న్యూట్రిషినల్ ఫుడ్?ను సిటీ జనం తప్పనిసరిగా ఫాలో అవుతున్నారు. వీటిలో ముఖ్యంగా అండుకొర్రలు, సామలు, ఉదలు, అరికెలు, సజ్జలు లాంటి మిల్లెట్స్ పై ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ప్రస్తుత కరోనా పరిస్థితులల్లో ఇమ్యూనిటీని పెంచుకునేందుకు మిల్లెట్స్?ను ఎక్కువగా తింటున్నారు. మరోవైపు కాల్షియం ఎక్కువగా ఉండే రాగులు, పాస్పరస్ అధికంగా ఉ ండే సజ్జలను డైలీ తినడం వల్ల ఆరోగ్యానికి మంచిదని హెల్త్ ఎక్స్ పర్ట్స్ చెప్తున్నారు. ఒకప్పటితో పోలిస్తే గతేడాది నుంచి 35 నుంచి 50శాతం బిజినెస్ పెరిగిందని మిల్లెట్ స్టోర్ల ఓనర్లు అంటున్నారు. ప్రతిరోజు చిరుధాన్యాల వల్ల కలిగే బెనిఫిట్స్ గురించి తెలుసుకోవడానికి 10 నుంచి 15 వరకు ఎంక్వయిరీ కాల్స్ వస్తున్నాయని చెప్తున్నారు. గతంలో స్టోర్ కి నెలకు కింటా సరుకు తెప్పించేవాళ్లమని.. ప్రస్తుతం పెరిగిన డిమాండ్ దృష్ట్యా రెండు క్వింటాళ్లను తెచ్చిపెట్టుకుంటున్నామని అంటున్నారు. ఆన్?లైన్ డోర్ డెలివరీ చేసుకునే వారితో పాటు స్టోర్?కి డైరెక్ట్?గా వచ్చే వారి సంఖ్య పెరిగిందంటున్నారు.కరోనా కారణంగా మిల్లెట్స్?కు డిమాండ్ పెరగడంతో చాలామంది ఈ బిజినెస్?లోకి ఎంటర్ అవుతున్నారు. మిల్లెట్ స్టార్టప్ పెట్టుకునేందుకు ఐఐఎంఆర్?కి చెందిన న్యూట్రిహబ్ ని సంప్రదిస్తున్నారు. ఈ న్యూట్రిహబ్ ద్వారా కొత్తగా స్టార్టప్ పెట్టాలనుకునేవారికి అన్ని రకాల అంశాలపై 2 నెలల పాటు ట్రైనింగ్ ఇస్తుంటారు. ప్రతి 2 నెలలకో బ్యాచ్?కి ట్రైనింగ్ ఇచ్చి అందులో 40 మందికి పెట్టుకునేందుకు ఆర్థిక సాయం అందిస్తారు. ఈ ఏడాది 4వ బ్యాచ్?లో మిల్లెట్ స్టార్టప్ కోసం 108 అప్లికేషన్లు రాగా..వాటిని ఫిల్టర్ చేసి 54 మందికి సెలక్ట్ చేశామని న్యూట్రి హబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి. దయాకర్ రావు తెలిపారు. ఈ 54 మందికి వర్చువల్?గా ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. వీరిలో 40 మందిని ఫైనలైజ్ చేసి వారి స్టార్టప్ కి సంబంధించి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రస్తుతం ట్రైనింగ్ తీసుకుంటున్న వారికి మిల్లెట్స్, వాటి మార్కెటింగ్ పై అవేర్ నెస్ కల్పిస్తారు. రైతులతో ఎలా కాంటాక్ట్ అవ్వాలో చెప్తారు. ప్రొడక్ట్ ను మార్కెట్?లోని ఎలా తీసుకెళ్లాలనే విషయాలను నేర్పిస్తారు. తర్వాత స్టార్టప్ కోసం రూ.5 లక్షల సాయం అందిస్తారు. ఇప్పటి వరకు 40 మందికి రూ.3 కోట్ల 40 లక్షలు ఫండ్స్ శాంక్షన్ అయ్యాయని దయాకర్ రావు తెలిపారు. మా ఫ్యామిలీలో అందరూ మిల్లెట్స్ తింటారు. నాకూ అదే అలవాటైంది. నేను ఐటీ జాబ్ కోసం బెంగుళూరు వెళ్లినప్పుడు అక్కడ అందరూ వారి ఫుడ్ లో మిల్లెట్స్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవడాన్ని గమనించా. మిల్లెట్స్ బిజినెస్ మీద ఉన్న ఇంట్రెస్టుతో నేను సాఫ్ట్ వేర్ జాబ్ మానేసి బెంగుళూర్ లో మా ఫ్రెండ్?తో కలిసి రెండు స్టోర్స్ ఓపెన్ చేశా. చిరుధాన్యాలు ఎక్కువగా పండించే చిత్తూరు, అనంతపురం, కడప ,ఉత్తర్ కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల్లోని రైతులతో టై అప్ అయ్యాం. వారు కేవలం మిల్లెట్స్ మాత్రమే పండిస్తారు.

## ఈటెల రాజేందర్ బర్తరఫ్ కు నిరసన



మంచిర్యాల టౌన్,మే04,ప్రజాపాలన:మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నీలకంటేశ్వర్ రావు మంగళవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్గంలో నుండి ఈటెల రాజేందర్ ను భర్తరఫ్ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రంలో బిసి నాయకుడు ఎదుగుతున్నాడనే కక్షతో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గం నుండి ఈటెల రాజేందర్ ను బర్తరఫ్ చేశారని ఆరోపించారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలపై వచ్చిన ఆరోపణలపై స్పందించకుండా ఈటెల విషయంలో మాత్రం 48 గంటల్లో విచారణ కమిటీ వేసి, మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అవినీతి, భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, గుండోజు రమేష్, ముత్తోజు రమేష్, నీరటి రాజన్న పాల్గొన్నారు.

## గోపన్ పల్లి రాజీవ్ నగర్ కాలనీ, అర్వ బస్తీలో బస్తీ బాట

### – గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గోపన్ పల్లి రాజీవ్ నగర్ కాలనీ, అర్వ బస్తీలో ప్రజా సమస్యలపై గచ్చిబౌలి కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి బస్తీ బాటలో భాగంగా గల్లీ గల్లీ తిరిగి బస్తీలో సమస్యల గురించి ప్రజలను ఆరా తీశారు. జి.హెచ్.ఎం.సి అధికారులతో మాట్లాడుతూ వార్డులో తాగునీరు, సిసి రోడ్లు, మురికి కాలువల పనుల గురించి చర్చించారు. బస్తీలో వెంటనే కొత్త సీసీ రోడ్లు మంజూరు చేయాలనీ అధికారులని కోరారు. అలాగే కరోన వ్యాధి పెరుగుతున్న దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ భౌతిక దూరం పాటించాలని, తప్పనిసరిగా మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్, జి.హెచ్.ఎం.సి సూపర్ వైసర్ రఘు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన పోలీసులు

బెల్లంపల్లి మే 4 ప్రజా పాలన ప్రతినిధి:కరోనా వ్యాధి పెరుగుతున్న దృష్ట్యా మారుమూల గ్రామాల్లోని ప్రజల మనుగడ అత్యంత దారుణంగా తయారైందని భావించి నిత్యావసర వస్తువుల పంపిణీ చేస్తున్నట్టుగా డిఎస్పి అచ్చేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు కొమరం భీమ్ జిల్లా రెబ్బెన మండలం నారాయణ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పై కాజీగూడ గ్రామంలో నిరుపేదలు కరోనా విజృంభించడం వల్ల మారుమూల గ్రామాల్లోని ప్రజలు బయటకు వెళ్ళలేక పనులు చేయలేక వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారడంతో అత్యంత దారుణంగా తయారైందని ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్న నేపథ్యంలో వారి కుటుంబాలకు ఎంతోకొంత సహాయపడతాయనే ఉద్దేశంతో నిత్యావసర వస్తువుల పంపిణీ చేసినట్లుగా ఆయన తెలిపారు, అలాగే స్వచ్ఛంద సంస్థలతో పాటు పౌరులు సహాయ సహకారాలు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని పోలీసులు మీకోసం అనుక్షణం ప్రజల రక్షణకు భద్రతకు భరోసా కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి అచ్చేశ్వర్రావ్ తో పాటు సీఐ సతీష్ కుమార్, ఎస్ ఐ భవాని సేన్, పైకాజీపేట గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ నాయకుడు రేవు నరసింహ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, మే4 (ప్రజాపాలన ప్రతినిధి) : బీజేపీ సీనియర్ నాయకులు, రామంతాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు రేవు నరసింహ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రేవు నరసింహను శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి,వులుగొండ నారాయణ దాస్, కేశవ రెడ్డి, ఇళ్ళిట్టం నరసింహారెడ్డి, సంతోష్ గుప్తా, మామిళ్ల సుధాకర్ యాదవ్, శైలేందర్, కల్మ కళ్ళ లింగం, వీణ, ప్రభాకర్ రెడ్డి, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ బర్తరఫ్ కు నిరసనగా ఒకరోజు మౌన దీక్ష



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను మంత్రి పదవి నుంచి తొలగించినందుకు నిరసనగా తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిసి సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి తన నివాస గృహంలో మౌన దీక్ష చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలను చిన్నచూపు చూస్తుందని అన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రావడానికి కష్ట పడిన వారిని మర్చిపోయిందని అన్నారు.అదేవిధంగా ఉద్యమకారులను కూడా చిన్నచూపు చూస్తుందని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.

## కరోనాతో వ్యక్తి మృతి

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన ఒక కిడ్ని సంబంధిత వ్యాధి పేషేంట్ ను 4 రోజుల క్రితం నార్కట పెల్లి లోని కామినేని ఆసుపత్రికి తరలించి వైద్యం నిర్వహిస్తుండగా అతని శరీరం చికిత్సకు సహకరించకవడంతో వారు అనుమానంతో కరోనా పరీక్షలు నిర్వహించగా అతనికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిందని సోమవారం రాత్రి అతనిని స్వగ్రామానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా జన్మ దిన వేడుకలు

**సర్పచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి జన్మ దిన వేడుకలు**

పరిగి, 4 మే ప్రజాపాలన ప్రతినిధి : దోమ మండల పరిధిలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో యువకులు తెరాస పార్టీ నాయకులు భౌతిక దూరంతో సోమవారం రాత్రి సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజి రెడ్డి మాట్లాడుతూ జన్మ దిన వేడుకలు అందరితో కలసి జరుపుకోవడం ఆనందంగా ఉంది అన్నారు.



# కాంగ్రెస్ పరిగి మండల అధ్యక్షుడు పి.నాగ వర్ధన్

## రాత్రి కర్ఫ్యూ వల్ల ఎలాంటి ఉపయోగం లేదు నియోజకవర్గం వరకు పూర్తిస్థాయిలో లాక్డౌన్ పెట్టాల్సిందే

పరిగి 4, మే ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా కరోనా వ్యాధితో తీవ్రంగా బాధపడుతూ రోజు వందల సంఖ్యలో మరణాలు పెరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తిస్తుంది ఇదిలా ఉండగా వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అధిక మొత్తంలో కోవిడ్ కేసులు అధిక సంఖ్యలో పెరుగుతున్నాయి. రోజు ఎంతో మంది వ్యాధితో మరణిస్తున్నారు గ్రామాలలో పట్టణాలలో కరోనా వ్యాధి వచ్చిన వారు విచ్చలవిడిగా బయట తిరుగుతున్నారు. వాళ్ళ కుటుంబాలు కూడా కలిసి ఉండటంతో వారి యొక్క వ్యాధి కుటుంబం మొత్తం విచ్చలవిడిగా వ్యాప్తి చెంది గ్రామ స్థాయిలో అధిక సంఖ్యలో ఎన్నడూ లేని విధంగా కేసులు పెరిగి మరణాల సంఖ్య చాలా వేగంగా మొదలవుతుంది. దీనిపైన ఈ ఒక్క నాయకుడు స్పందన లేదు, ఎంతమంది చస్తున్నా ఎవరు పట్టించుకునే నాథుడు లేదు గ్రామాల్లో ఇంక ముందు ముందు ఇంకా ఏ స్థాయికి దిగజారి పోతుందో అర్థం కావడం లేదు. ఇప్పటికే పరిస్థితి చేజారి పోతుంది నియోజకవర్గ ఒక పెద్ద దిక్కుగా యజమానిగా ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే ఉన్నారు. ఆయన మన నియోజకవర్గం వరకు శ్రద్ధ తీసుకొని నియోజకవర్గ ప్రజల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తమపైన ఎంతైనా ఉంది ఇలాంటి ప్రాణాపాయ స్థితిలో కూడా మీరు స్పందించకుంటే ఇంకా ఏం లాభం మీరు ఏం చేయకుండా పర్వాలేదు కానీ ప్రజల ప్రాణాన్ని కాపాడండి ముందు కరోనా కేసులు తగ్గుముఖం అయ్యేవరకు లాక్ డౌన్ పెట్టండి ప్రజల ప్రాణాల కన్నా ఏది గొప్ప విషయం కాదు గ్రామాలలో వ్యాధిపట్ల అమాయక ప్రజలు బలి అవుతున్నారు ఇప్పటికైనా స్పందించి రోజూ కొంత సమయం నడలింపు ఇనస్తా లాక్డౌన్ పెట్టాల్సింది అన్ని యువజన కాంగ్రెస్ పరిగి మండల అధ్యక్షుడు పి నాగ వర్ధన్ డిమాండ్ చేసారు. రాత్రి కర్ఫ్యూ వల్ల ఎలాంటి ఉ



పయోగం లేదు నియోజకవర్గం వరకు పూర్తిస్థాయిలో లాక్డౌన్ పెట్టాల్సిందే అన్ని యువజన కాంగ్రెస్ పరిగి మండల అధ్యక్షుడు పి నాగ వర్ధన్ తెలియజేసారు.

## రూరల్ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్చెరు, మే 04, ప్రజాపాలన ప్రతినిధి:పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోనీ రూరల్ హెల్త్ సెంటర్ ని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. రెండు రోజుల క్రితం ఏరియా ఆసుపత్రిలో కోవిడ్ రోగుల కోసం ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేసిన అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో అత్యవసర పరిస్థితుల్లో పడకల పెంపు కోసం ఆస్పత్రిలోని రెండవ అంతస్తులో గల రూరల్ హెల్త్ సెంటర్ ని వాడుకునేందుకు గల అవకాశాలను ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. అవసరమైన పక్షంలో ఆసుపత్రి సమీపంలోగల సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనం లోకి ఆర్ హెచ్ సి సెంటర్ ని తాత్కాలికంగా తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బందితో కలిసి హాస్టల్ ను సందర్శించారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు:ఎస్సై దేవం బోట్ల రాజు





పరిగి, 4 మే ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో ఎస్సై రాజు మంగళవారం ఆటో స్టాండ్ దగ్గర వివిధ గ్రామంలప్రజలకు కరో ణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 68,69 జారీ చేయడం జరిగిందని తెలిపారు.జీవో-68 నిబంధనల ప్రకారం గ్రామంలోని ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని,సామాజిక దూరం పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో, పనిచేయుచున్న స్థలాలలో, వ్యాపార లావాదేవీల విషయంలో,ప్రయాణిస్తున్న సందర్భాలలో పై నియమాలను పాటించాలని తెలిపారు. జీవో-69 నిబంధనల ప్రకారం సభలు, సమావేశలు,ఊరేగింపులు, విందులు చేయరాదన్నారు.అత్యవసర పరిస్థితుల్లో 100 కు డైల్ చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. మాస్క్ లేకపోతే 1000జరిమానావేస్తాము అన్నారు.

**మాస్క్ లేకపోతె 1000 జరిమానా**

అనంతరం దోమ ఆటో స్టాండ్ దగ్గర బోయిని శ్రీను మాస్కు లేకుండా మెయిన్ రోడ్ పై వెళ్తుండగా ఆ వ్యక్తికీ 1000 రూ,, జరిమానా విదిచారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోపాల్ గౌడ్. పోలీసు సిబ్బంది కానిస్టేబుల్స్ రాజు.గ్రామస్థులు తదితరులుపాల్గొన్నారు.

## చెరువు భూమిని అంగుళం కూడా కబ్జా కానీవ్వం

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**



మేడిపల్లి, మే4 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ చిన్న చెరువు భూమిని అంగుళం కూడా కబ్జా కాకుండా కాపాడుతామని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తెలిపారు. చెరువు భూమిలో పెద్ద ఎత్తున మట్టి పోసి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చిన్న చెరువును పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చిన్న చెరువు భూమిని అంగుళం కూడా కబ్జా కానివ్వమని, చెరువు చుట్టూ త్వరలోనే ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొంతమంది కబ్జాదారులు చెరువులో మట్టి పోస్తూ కబ్జాకు పాల్పడుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎంతటి వారైనా సరే ఎవ్వరిని వదిలేదు లేదని, ఎవరైనా చెరువుకు సంబంధించిన భూమిలో కానీ చెరువులో కాని మట్టి కుప్పలు పోసి కబ్జాకు ప్రయత్నిస్తే జిల్లా కలెక్టర్ కు, మేయర్ కు ఫిర్యాదు చేసి అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బండారు వెంకట్ రావు, గంగపుత్ర సంఘం ప్రతినిధి కాపర్తి మోహన్ కృష్ణ, కుమార స్వామి, తాళ్ల బాలకృష్ణ గౌడ్,కామేశ్వర రావు, నరసింహ రెడ్డి, నారాయణ దాసు, ప్రభాకర్ రెడ్డి, సునీల్, అక్తర్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## బీసీ నాయకుడు ఈటల రాజేందర్ కు మద్దతుగా బొంతపల్లి కమాన్లో భారీ ఎత్తున ధర్నా నిర్వహించిన ముదిరాజ్ సంఘం నాయకులు





సంగారెడ్డి, మే 04, ప్రజాపాలన ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల బొంతపల్లి కమాన్ వద్ద మాజీ మంత్రి ఈటల రాజేందర్ పై భూకబ్జా తదితర అసత్య ఆరోపణలు నేపంతో మంత్రి వర్గం నుండి కెసిఆర్ తోలిగిచడం బిసిలను అనగదొక్కడమేనని గుమ్మడిదల మండలం ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం రోజు ఈటల రాజేందర్ పై అసత్య ఆరోపణలు కు,నిరసనగా భారీ ఎత్తున ధర్నా చేపట్టారు ఈటల జిందాబాద్ కెసిఆర్ డౌన్ డౌన్ నినాదాలతో ఆ ప్రాంతమంతా మంర్రుమ్రోగింది, ధర్నా తోహైదరాబాద్ -మెదక్ ప్రధాన రహదారి కావడం తో భారీగా వాహనాలు నిలిచి పోయాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ముదిరాజ్ మీడియా ఇన్చార్జ్ శ్రీనివాస్, గుమ్మడిదల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు గ్యారాల మల్లేష్ మట్లాడుతూ ఈటెల రాజేందర్ తెలంగాణ ఉద్యమం లో అలుపు ఎరుగని పోరాటం చేసిన నాయకుడని, ఎలాంటి మచ్చలేని నాయకుడు అని, టిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నించినందుకే, ఈటల పై కక్ష గట్టి మంత్రి పదవి తొలగించారని, కుట్రతోనే మీడియా లో తప్పుడు వార్త కథనాలు ప్రచురిస్తున్నయని కెసిఆర్ కు బిసివర్గాలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే వున్నయని, కెసిఆర్ తెలంగాణ బిసి వర్గాలను మరియు ముదిరాజ్ సమాజానికి చేసి తప్పును సరిదిద్దుకోని క్షమాపణ చెప్పాలని,లేని ఎడల పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చింతల వీరేష్, మండల సలహాదారులు జింక గోపాల్, చింతల రామకృష్ణ, వీరారెడ్డి పల్లి స్వామి, టి. వీరేష్, ఉప్పరి వెంకటేష్, ఉప సర్పంచులు మొగులయ్య, దయానంద్, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్య క్షులు, డి.నర్సింలు, రాజు, సత్యనా రాయణ,వీరాస్వామి, రాములు, మహేష్, మహంకాళి, శంకర్, శేఖర్,దొమడుగు రామకృష్ణ, హరికృష్ణ, రాజు, అశోక్,బిక్షపతి, మరియు వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు..


**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్ధం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపోందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన **బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.**
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో **మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.**
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. **కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.**
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ **మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.**

**ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...**

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
పూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్,జై పూలే, జై భారత్

# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 05, మే 2021


# టీకాల కొరత తీరేదెలా?

కోవిడ్ మహమ్మారి నుంచి బయటపడేందుకు మనకు అందుబాటులో ఉన్న రెండు వ్యాక్సిన్లు ఆస్ట్రాజెనెకా అభివృద్ధి పరిచిన కొవిషీల్డ్‌బీ భారత్ బయోటెక్ రూపొందించిన కొవాగ్జిన్. కొవిషీల్డ్‌ను మనదేశంలో పూణే లోని సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఉత్పత్తి చేస్తోంది. టీకా విక్రయ ధరలో నగభాగాన్ని ఆస్ట్రాజెనెకాకు రాయల్టీ (సొంతదారుకు ఇచ్చే ప్రతిఫలం)గా సీరమ్ సంస్థ చెల్లించవలసి ఉంది. కేంద్ర ప్రభుత్వానికి కొవిషీల్డ్ టీకాను ఆ సంస్థ రూ.150కు విక్రయిస్తోంది. ఇందులో రూ.75 లైసెన్స్ నిబంధనల ప్రకారం ఆస్ట్రాజెనెకాకు చెల్లించాలి. మిగతా రూ.75తో కొవిషీల్డ్‌ను ఉత్పత్తి చేయడం తమకు లాభదాయకంగా లేదని సీరమ్ ఇన్‌స్టిట్యూట్ స్పష్టం చేసింది. రాష్ట్రాలకు రూ.300 చొప్పున, ప్రైవేట్ కొనుగోలుదారులకు అంతకంటే ఎక్కువ ధరకు కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ను విక్రయించేందుకు సీరమ్ నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రాజెనెకాకు సీరమ్ ఇన్‌స్టిట్యూట్ అంత పెద్దమొత్తంలో రాయల్టీ ఎందుకు చెల్లించాలి? ప్రపంచ వాణిజ్యసంస్థ (డబ్ల్యుటిఓ)తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం మనం ప్రొడక్ట్ పేటెంట్‌ను అంగీకరించి తీరాలి. పేటెంట్ ఉన్న ఒక వస్తువును , దాన్ని అభివృద్ధిపరిచిన కంపెనీ మినహా మరే ఇతర కంపెనీ ఉత్పత్తి చేయకూడదు, చివరకు ప్రత్యామ్నాయ ప్రక్రియను ఉపయోగించడం ద్వారా కూడా ఉత్పత్తి చేయకూడదని ప్రొడక్ట్ పేటెంట్ నిర్దేశిస్తోంది. 1995లో డబ్ల్యుటిఓ ఒప్పందంలో భాగంగా ప్రొడక్ట్ పేటెంట్లను మనం అంగీకరించాం. అంతకు ముందు ప్రాసెస్ (ప్రక్రియ) పేటెంట్లు ఉండేవి. ఇవి, ఒక వస్తువును ఒక ప్రత్యామ్నాయ ప్రక్రియ ద్వారా ఉత్పత్తి చేసేందుకు అనుమతించేవి. ప్రొడక్ట్ పేటెంట్స్ పర్యవసానంగా కొవిషీల్డ్ టీకాను ఒక ప్రత్యామ్నాయ ప్రక్రియ ద్వారా ఉత్పత్తి చేసేందుకు వీలు లేదు. ఫలితంగా మనదేశంలో వ్యాక్సిన్ల ఉత్పత్తికి పరిమితులు నెలకొన్నాయి. మన ప్రజలకు వ్యాక్సిన్లు అందుబాటులో లేకుండాపోయాయి. మనకు అందుబాటులో ఉన్న రెండో వ్యాక్సిన్ కొవాగ్జిన్ . దీన్ని మన భారతీయ కంపెనీ భారత్ బయోటెక్ అభివృద్ధి పరిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ అడుగుజాడల్లో ఈ కంపెనీ కూడా తమ టీకాను రూ.150 చొప్పున కేంద్ర ప్రభుత్వానికి విక్రయిస్తోంది. ప్రభుత్వం 'నిర్బంధ లైసెన్సింగ్ ' నిబంధనను ఉపయోగించుకోవచ్చని ప్రపంచ వాణిజ్యసంస్థ పేటెంట్ల నియమాలు స్పష్టంగా పేర్కొన్నాయి. కొవిడ్ విపత్తు లాంటి జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో పేటెంట్ ఉన్న ఒక వస్తువును ఇతర కంపెనీలు కూడా ఉత్పత్తి చేయవచ్చని డబ్ల్యుటిఓ పేటెంట్ నియమాలు స్పష్టం చేశాయి. నిర్బంధ లైసెన్స్‌లు జారీ చేసేందుకు యోగ్యమైన ప్రాతిపదికలు ఏమిటో దేశాలే నిర్ణయించుకోవచ్చని డబ్ల్యుటిఓ స్పష్టంగా పేర్కొంది. అలాగే ఎలాంటి విపత్కర పరిణామాలను జాతీయ అత్యవసర పరిస్థితిగా పరిగణించవచ్చునో కూడా ప్రపంచ వాణిజ్యసంస్థ విశదం చేసింది. అయితే మన ప్రభుత్వం 'నిర్బంధ లైసెన్సింగ్' వెసులుబాటును ఉపయోగించుకోలేదు. ఆ సదుపాయాన్ని ఉపయోగించుకుంటే బహుళజాతి కంపెనీల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవలసి వస్తుందేమోనని మన ప్రభుత్వం భయపడినట్టుంది. ప్రపంచ వాణిజ్యసంస్థతో మనం కుదుర్చుకున్న ఒప్పందంపై నిశిత దృక్కులు సారించవలసిన అవసరముంది. కొవిడ్ ఉపద్రవం అందుకు సరైన సమయం. 1995లో ఈ ఒప్పందంపై సంతకం చేసే సమయంలో ప్రొడక్ట్ పేటెంట్లతో చేకూరే నష్టం కన్నా స్వేచ్ఛా వాణిజ్యంతో సమకూరే లాభాలు అత్యధికంగా ఉంటాయని సంపన్నదేశాలు నమ్మబలికాయి. ముఖ్యంగా వ్యవసాయక ఉత్పత్తుల విషయంలో మనం ఇతోధిక లబ్ధి పొందుతామని భరోసా ఇచ్చాయి. ఈ ఒప్పందం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉభయార్ధ సాధకమని చెప్పాయి. అధునాతన సాంకేతికతలతో పాటు ఎగుమతి మార్కెట్లు అపారంగా లభిస్తాయని అన్నారు. వాస్తవమేమిటి? పాతిక సంవత్సరాల అనంతరం డబ్ల్యుటిఓ ఒప్పందం వల్ల బహుళజాతి కార్పొరేట్ సంస్థలు మాత్రమే అధికంగా లబ్ధి పొందుతున్నాయని స్పష్టమయింది. వ్యాక్సిన్ల అభివృద్ధికి ప్రభుత్వం భారీ పెట్టుబడులు సమకూర్చాలి. ఇది తప్పనిసరి. భారత్ బయోటెక్ యజమాని డాక్టర్ కృష్ణ ఎల్లా ఒక టీవీ కార్యక్రమంలో విదేశీ బహుళజాతి కార్పొరేట్ కంపెనీలు తమ తమ ప్రభుత్వాల నుంచి అందుతున్న ఇతోధిక ఆర్థిక సహకారంతో వ్యాక్సిన్లను అభివృద్ధి పరుస్తున్నాయని చెప్పారు. అంతర్జాలంలో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారత్ బయోటెక్‌కు ప్రభుత్వం నుంచి కేవలం రూ.65 కోట్ల సహాయం మాత్రమే లభ్యమయింది. కొవాగ్జిన్ వ్యాక్సిన్‌ను సొంతంగా అభివృద్ధి పరిచిన తరువాత మాత్రమే భారత్ బయోటెక్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1500 కోట్ల ఆర్థిక సహాయమందింది. భారత్ బయోటెక్ నుంచి కొవాగ్జిన్ పేటెంట్‌ను ప్రభుత్వం కొనితీరాలి. ఆ వ్యాక్సిన్ అభివృద్ధి ప్రక్రియను ఉపయోగించుకునేందుకు ప్రపంచ దేశాలు అన్నిటికీ అనుమతి ఇవ్వాలి. తద్వారా అన్ని దేశాలూ ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆ వ్యాక్సిన్‌ను తమకుతామే అభివృద్ధి పరచుకుని కొవిడ్ మహమ్మారి నుంచి బయటపడతాయి. దీనివల్ల బహుళజాతి కార్పొరేట్ కంపెనీల టీకాలకు మార్కెట్ పడిపోతుంది. వాటి వాణిజ్య ఔద్ధత్యానికి తగిన గుణపాఠం చెప్పినట్టవుతుంది. కొవాగ్జిన్ వ్యాక్సిన్ ఉత్పత్తిని ఇతోధికం చేసేందుకు భారత్ బయోటెక్‌కు అవసరమైన సహాయ సహకారాలను అందించాలి. ప్రొడక్ట్ పేటెంట్లను రద్దు చేయాలి. అవసరమైతే ప్రపంచ వాణిజ్యసంస్థ నుంచి వైదొలగాలి.

# ఆవు పేరుతో అమ్మను దూషిస్తారా?

గోమాంసం తినేవారు వ్యభిచారిణుల సంతానం అనే అర్థం వచ్చే 'పచ్చి' మాటలతో బిజెపి శాసనసభ్యుడు రాజాసింగ్ ఈ మధ్య వ్యాఖ్యానించిన విడియో సామాజిక మాధ్యమాలలో సంచరిస్తోంది. సహజంగానే, గోమాంసంతో సహా పశుమాంసం తినే ప్రజావర్గాలు ఈ వ్యాఖ్యకు మనస్తాపం చెందాయి, ఆగ్రహించాయి. ఆ వర్గాలలో దళిత శ్రేణులు కూడా ఉన్నాయి కాబట్టి, శాసనసభ్యుడిపై అత్యాచార నిరోధక చట్టం ప్రకారం ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఆహార హక్కును గౌరవించే ప్రగతిశీల వర్గాలన్నిటితో కలుపుకుని గట్టి ప్రతిఘటన ఇవ్వాలని కొందరు వాదిస్తుండగా, ఈ అంశంపై వివాదం కొనసాగించడం కంటె విస్మరించడమే మంచిదని, రాజాసింగ్ వంటి వారు పన్నే వ్యూహంలో భాగస్వాములు కాగూడదని మరి కొందరు భావిస్తున్నారు. ఇంకా రకరకాల వైఖరులు కూడా ఈ అంశం సందర్భంగా వ్యక్తమవుతున్నాయి. శాసనసభ్యుడు తన వ్యాఖ్యలను ప్రధానంగా గురిపెట్టిన మైనారిటీ మతస్థులు, రకరకాల కారణాల వల్ల, ఈ అంశంపై స్పందించే స్థితిలో లేకపోవచ్చు. పోరాటాల చరిత్ర తమకు గొప్ప ప్రజాస్వామిక నడవడికను అలవరిచిందని చెప్పుకునే తెలంగాణ ఉద్యమ సమాజమూ చూసీచూడనట్టు వదిలివేయవచ్చు. కేంద్రంలోని అధికారపార్టీ అంటేనే దడుపు జ్వరం పట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వ నాయకత్వం, ఎటువంటి చర్యలకూ యంత్రాంగాన్ని అనుమతించక పోవచ్చు. కానీ, రాజాసింగ్ గారి పార్టీ నాయకత్వానికి ఏమయింది? వారు ఆ భాషను, ఆ సంస్కారాన్ని అంగీకరిస్తున్నారా? కొన్ని ప్రజాశ్రేణులను వారిలోని స్త్రీలతో సహా, వారి మాతృత్వమూ లైంగికతా సహా, అవమానించడం తప్పు అని రాష్ట్రంలో, కేంద్రంలో కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులు భావించడం లేదా? లేక, బహిరంగ వ్యక్తీకరణల్లో, ప్రజాప్రతినిధుల సభ్యతా అసభ్యతా నిర్వచనాల్లో ఈ మేరకు సవరణలు అవసరం అని ఆ పార్టీ భావిస్తున్నదా? ఇక ముందు, రాజాసింగ్ శైలీగ్రంథమే వారి రాజకీయ సంవాదాలకు ప్రమాణం కానున్నదా? పశుమాంసంతో వ్యవహరించే దళిత శ్రేణులను హిందువులుగా, తమ ఓటర్లుగా వారు గుర్తించడం లేదా? గోమాంసం తినడం మంచిచెడ్డల గురించి ఇక్కడ చర్చ చేయడం లేదు. భారతదేశంలో గోవధ నిషేధం డిమాండ్ కొత్తదీ కాదు, విస్తృతంగా చర్చ జరగనిదీ కాదు. ఇక్కడ సమస్య, తమకు సమ్మతం కాని ఆహారసంస్కృతి విషయంలో చూపవలసిన ప్రజాస్వామిక సహిష్ణుత. వైవిధ్యభరితమయిన సమాజంలో, రకరకాల ఆహారపు అలవాట్లు ఉండడం సహజం. కొన్ని ఆహారాలకు సాంస్కృతికమైన పవిత్రతలు లేదా విధినిషేధాలు ఉండడం కూడా సహజమే. కానీ, అవి ఆ సాంస్కృతిక సమూహాలకు వెలుపలివారికి కూడా వర్తిస్తాయా? వర్తించాలా? ఎవరికి నచ్చిన ఆహారపు పద్ధతులను వారు పాటించడం న్యాయం కాదా? ఎవరి ఇచ్ఛను వారు పాటించడమన్నా జరగాలి, ఒకరు ఇతరుల కోసం తమ ఇచ్ఛను వదులుకోవాలంటే అందుకు పరస్పరతతో కూడిన ప్రజాస్వామిక ప్రయత్నం అన్నా జరగాలి. గోవధ నిషేధం విషయంలో భారతీయ సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని ఒక ఏకాభిప్రాయానికి, వారు కోరుతున్నట్టు ఆవును చంపకూడదన్న ఏకాభిప్రాయానికే, రావచ్చును. అటువంటి అభిప్రాయ సమీకరణ జరపాలని, అందులో ఒత్తిడి ఉండకూడదని గాంధీ కోరుకున్నారు. స్వచ్ఛందంగా గోమాంసాన్ని వర్జించాలని ఆయా వర్గాలు నిర్ణయించుకునేదాకా, వారిని ఒత్తిడి చేయడాన్ని తాను సమ్మతించబోనని అన్నారు. తాను కనుక పాకిస్థాన్‌లో ఉండవలసివస్తే, అక్కడి ప్రభుత్వం విగ్రహారాధనను నిషేధించి, తనను గుడికి వెళ్లకుండా నిరోధిస్తే, తాను దానిని ప్రతిఘటిస్తానని, ఆ నిషేధాన్ని ఉల్లంఘిస్తానని గాంధీ అన్నారు. ఆరాధనా పద్ధతులతో ఆహార పద్ధతులను కూడా ఆయన పోల్చారు. గోవధ నిషేధాన్ని రాజ్యాంగ మౌలికాంశాలలో చేర్చాలని రాజ్యాంగ రచనాసభపై ఒత్తిడి పెరుగుతున్న దశలో గాంధీ పై వ్యాఖ్యలు చేశారు. గోవధ నిషేధం మీద అంబేద్కర్ ఎక్కడా సానుకూలత వ్యక్తం చేయలేదు. పశు మాంస భక్షణ హిందువుల నుంచి దళితులను వేరుచేసే ప్రత్యేకత– అని బాబాసాహెబ్ వ్యాఖ్యానించారు. రాజ్యాంగ రచనాసభలోని గోసంరక్షణ వాదుల ఒత్తిడి పెరిగినందువల్ల, మధ్యేమార్గంగా గోవధ నిషేధాన్ని ఆదేశిక సూత్రాలలో చేర్చారు. నిషేధాన్ని రాజ్యాంగశాసనంగా చేయకుండా నిలిపివేయడంలో గాంధీ వైఖరి కూడా అంబేద్కర్‌కు దోహదం చేసింది. ఇప్పటికీ, గోవధ నిషేధం అన్నది రాజ్యాంగంలో పొందుపరచిన భవిష్యత్ లక్ష్యమే తప్ప, ప్రస్తుత శాసనం కాదు. అట్లాగే, గోవధ నిషేధం కేవలం భారతీయ జనతాపార్టీ, దాని పూర్వరూపాల నినాదం అనుకుంటే పొరపాటు. గాంధీ, వినోబా భావే వంటి వారి నుంచి గోవధ నినాదాన్ని తీసుకుని, దాన్ని మతవాదంతో మేళవించడం మాత్రమే ఇతరులు చేసింది. గాంధీ వంటి వారి గోసంరక్షణ, కొన్ని జనశ్రేణులను కవ్వించడానికో, నొప్పించడానికో ఉద్దేశించింది కాదు. గోమాంసాన్ని, పశుమాంసాన్ని రెంటినీ గందరగోళ పరిచి, మొత్తంగా పశుమాంసాన్నే నిషేధించడం చూస్తున్నాము. పశు మాంసం ఇంట్లో వండుకున్నారని, తీసుకు వెడుతున్నారని జరిగిన మూకదాడులు తెలిసిందే. ఆవును మినహాయించి, ఎద్దు, దున్న, గేదె వంటి పశువుల మాంసంపై ఎప్పుడూ వివాదం లేదే? ఎందుకు కొత్తగా కల్పించారు? కర్ణాటకలో బీఫ్‌ను నిషేధించిన పార్టీ అస్సాంలో, మేఘాలయల్లో నిషేధించగలదా? మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే నిలదీసినట్టు, గోవాలో పశు మాంసాన్ని నిషేధించగలరా? పశు వధ, మాంస విక్రయాలు రాష్ట్రాల జాబితాలో ఉన్నవి నిజమే, కానీ, అక్కడా ఇక్కడా ఒకే పార్టీ కదా, సిద్ధాంతం ఒకటే కదా? ఆవు ఒకనాడు కామధేనువు అయిందంటే, పశుపాలన కాలంలో, గోవే ధనం, గోవే సంపద, గోవే ఆహారం, గోవే జీవితం. వ్యవసాయానికి ముందు కాలాల్లో మనుషులు ఏమి తినేవారో ప్రత్యేకంగా ప్రస్తావించనక్కరలేదు. మాంసభక్షణ గురించి, పశుమాంస భక్షణ గురించి, గోభక్షణ గురించి వేదాలలో, స్మృతులలో, రామాయణాది కావ్యాలలో ఏమి రాశారో మళ్లీ కొత్తగా చెప్పనక్కర లేదు. యజ్ఞయాగాదులలో విచక్షణారహితంగా జరిగిన పశు హత్యలను నివారించడానికి బౌద్ధం ప్రయత్నించిందంటారు. అలనాటి అహింస, అహేతుకమైన హింసను నివారించడంగా మొదలై, కొన్ని సామాజిక వర్గాలు పూర్తిగా మాంసాన్నే వర్జించే దాకా ప్రయాణించింది. నిచ్చెనమెట్ల వ్యవస్థలో శాకాహారం నైతిక ఆధిక్యాన్ని ప్రదర్శించింది. సమాజానికి కావలసిన సంపదను ఉత్పత్తిచేసే కాయకష్టం అంతా మాంసాహారంతో ముడిపడిందే. "పగలనక, రాత్రనక కష్టించే శ్రమజీవిపై శాకాహారాన్ని బలవంతంగా విధించడం మనం మన జాతీయ స్వాతంత్ర్యాన్ని కోల్పోవడానికి ఒక కారణమ"ని వివేకానందుడు అన్నారు. మంచి, పోషక విలువలున్న తిండి ఏమి చేయగలుగుతుందో జపాన్‌ను చూసి తెలుసుకోవచ్చునని కూడా ఆయన సూచించారు. శతాబ్దం కిందట భారతదేశంలో పాత తరహా వ్యవసాయమూ, గ్రామీణ ఆర్థిక సమాజమూ ఉన్నాయి. అవి ఎన్నటికైనా మారతాయా అని సందేహం కలిగేవిధంగా ఉండేవి నాటి గ్రామాలు. ఆ గ్రామ వ్యవస్థలో, దున్నడానికి, నీళ్లు పెట్టడానికి, రవాణాకు అన్నిటికీ పశుశక్తి అవసరం. విద్యుత్ లెక్కల్లో చెబితే కొన్ని లక్షల మెగావాట్ల శక్తిని పశువులు తమ శ్రమ ద్వారా అందించేవి. పశుసంపద వృద్ధి కావడానికి, పాడి ఉత్పత్తులకు ఆవులు, గేదెలు వంటి ఆడపశువులు అవసరం. గ్రామీణ స్వయంసమృద్ధ సమాజాన్ని అభిమానించే గాంధీ వంటి వారికి, పశుసంరక్షణ, గ్రామీణ సంపదకు కీలకంగా కనిపించి ఉండవచ్చు. ఇప్పుడు వ్యవసాయం, ఫలసాయం అంతా నాస్తి అయిపోయి, గ్రామాల్లో పశువుల సంఖ్యక్షీణిస్తున్న దశలో, గోసంరక్షణ ఆచరణలో నామమాత్రంగానే మిగులుతుంది. పశువు గ్రామీణ జీవనంలో కీలకం అయినప్పుడు, వయసు, ఆరోగ్యం కలిగిన పశువులను వధించడం ఎప్పుడూ లాభసాటిగా ఉండదు. యోగ్యమైన పశువును మాంసం కోసం చంపే అవివేకి ఎవరూ ఉండరు. వయసుడిగిన తరువాతే, నిరుపయోగంగానూ భారంగానూ మారినప్పుడే పశువు కటికవృత్తి వారిదగ్గరకో, కబేళాకో వెడుతుంది. భారతదేశంలో వేగంగా అంతరిస్తున్న పశుసంపదకు కారణం, ఒక మతవర్గమో, ఒక సామాజిక వర్గమో కారణమని అనుకోవడమంత అశాస్త్రీయత మరొకటి ఉండదు. వ్యవసాయం నుంచి పశువులను తొలగించే పరిణామాలకు కారకులెవరు? ఏ ఉపయోగమూ లేకుండా పశువులను పెంచగలిగిన స్థితిలో రైతులు ఉన్నారా? మరణించబోయే, అనారోగ్యం పాలయిన, వృద్ధ పశువులను మాంసవృత్తిలో ఉన్నవారికి ఇచ్చే ఆనవాయితీ ఏ నాటిది? మరణించిన పశువులను కూడా తినవలసిన అగత్యంలో కొన్ని కులాలు ఉన్నాయని తెలుసునా? ఏ కులాల మీద అయితే నోరుపారేసుకుంటున్నారో, ఆ కులాల వారే లేకపోతే, సజీవ, నిర్జీవ పశువుల నిర్వహణ ఎంత అసాధ్యమో, గుజరాత్‌లో ఉద్యమకారులు నిరూపించారు కదా? ప్రపంచమంతా పశువధను మానుకుంటే బాగుంటుంది, కానీ, ఇతరులకు చెప్పేముందు హిందువులు ఆదర్శంగా ఉండాలి, అని గాంధీ వ్యాఖ్యానించారు. మరి పశుమాంస ఎగుమతుల్లో భారతదేశం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నది. పద్నాలుగు లక్షల టన్నుల పశుమాంసం భారతదేశం నుంచి గత ఏడాది ఎగుమతి అయింది. దారి కాచి వాహనాల్లో కబేళాలకు తరలే పశువును అడ్డుకునే బదులు, పశుమాంస వ్యాపారం విరమించుకోమని కేంద్రప్రభుత్వానికి చెప్పవచ్చును కదా?

# మళ్లీ లాక్డౌన్ కష్టాలు మొదలయ్యేనా..?




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోవిడ్–19 నియంత్రణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మే 5 నుంచి ఆంక్షలు మరియు పాక్షిక కర్ఫ్యూ అమలు చేయబోతోంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్ని షాపులు, ఆ తర్వాత అత్యవసర సేవలు మాత్రమే అనుమతి ఉంటుంది. ఆ సమయంలో కూడా 144వ సెక్షన్ అమలవుతుందని, ముగ్గురు మించి ఎక్కడా గుంపు కనబడకూడదు. ఈ ఆంక్షలు రెండు వారాల పాటు అమలవుతాయి. దీనితో నిత్యావసర వస్తువుల ధరలు, పండ్లు, కూరగాయలు అమాంతంగా పెరగడం జరగవచ్చు. ఇప్పటికే ఆసుపత్రుల్లో బెడ్లు దొరకటం లేదు, ఆక్సిజన్ దొరకటం లేదు, రెమిడీసివియర్ ఇంజక్షన్లకు డిమాండ్ పెరగడంతో బ్లాక్ మార్కెట్లో ఎమ్మార్పీ కన్న ఐదు రెట్లు నుంచి పది రెట్లు అధికంగా ఆసుపత్రులు వసూలు చేస్తున్నాయి. ఆక్సిమిటర్లు లాంటి పరికరాల ధరలు అమాంతంగా పెంచి అమ్ముతున్నారు. ఇక సామాన్యులకు కరోనా టెస్ట్ చేయించుకుని రిజల్ట్ వచ్చే లోపలే సీరియస్ కండిషన్లోకి పోతున్నారు. రిజల్ట్ రావడం లేటవుతున్నది. ప్రైవేట్ ఆసుపత్రులు ఒక రోజు లోపల టెస్ట్ రిజల్ట్ ఇచ్చి ట్రీట్మెంట్ చేయడానికి టెస్టులకు, సిటీ స్కాన్లకు వేలకువేలు వసూలు చేస్తున్నారు. కరోనా సోకి పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఇప్పటికే కష్టాల్లోకి నెట్టబడ్డారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి మరోసారి భారతదేశంలో ఊహించనంత వేగంగా వ్యాప్తి చెందుతోంది. సెకండ్ వేవ్ కరోనా ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి దశలో ఆర్థికంగా దెబ్బ తిన్నప్పటికీ ప్రాణ నష్టం తక్కువగానే జరిగింది. బయటపడింది. ప్రస్తుతం రెండవ దశ విజృంభన ఎంతవరకు ఉంటుందో దాని ప్రభావం ప్రజల జీవనలపై ఎంత ప్రభావం ఉంటుందో అంచనా వేయలేకపోతున్నారు. గతంలో లాక్ డౌన్ పెట్టడం అనేక కుటీర పరిశ్రమలు ముఖ్యంగా చేనేత మగ్గాలు, పవర్ లూమ్స్ మగ్గాలపై వేలాది మంది కార్మికులు కూలీలు, వలసకూలీలు, చిరువ్యాపారులు, ఉపాధి అవకాశాలు కోల్పోయి కుటుంబాలను పోషించుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు జరిగాయి. కాబట్టి ఈసారి అటువంటి ఉపాధి అవకాశాలకు అడ్డంకులు లేకుండా చూడాలి. అలాగే గతంలో జరిగిన నష్టాన్ని అంచనా వేయక ముందే రెండవ దశ కరోనా విజృంభణ ప్రభుత్వాన్ని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. రెండవ దశ కరోనాను ఎదుర్కోవడానికి లాక్ డౌన్ శరణ్యమా లేదా ప్రజలను చైతన్య పరిచి నివారణ చర్యలు అరికట్టవచ్చా అన్న ఆలోచనలు ప్రభుత్వాలు ముందడుగు వేస్తున్నాయి. కానీ రోజురోజుకు పెరుగుతున్న మరణాల సంఖ్య తీవ్ర మనస్థాపానికి గురిచేస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో లాక్ డౌన్ మరలా విధిస్తే కూలీలు, వలస కూలీలు, చేనేత కార్మికులు, చిరు వ్యాపారుల జీవితాలు రోడ్డున పడతాయి. కాబట్టి ప్రభుత్వాలు పనులు చేసుకునే వారు పనులు చేసుకునే అవకాశం కల్పిస్తూ పాక్షిక లాక్డౌన్ అమలు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. గత సంవత్సరం మార్చి 23 నుండి సుమారు పది నెలల పాటు లాక్ డౌన్ కారణంగా ఉపాధి అవకాశాలు లేక, వ్యాపారాలు స్తంభించి పోయాయి. జీవనోపాధి కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్న సామాన్య ప్రజల జీవనలపై కరోనా తీవ్ర ప్రభావం చూపింది. దాని నుండి కోలుకోకముందే మరోసారి కరోనా విజృంభించడం సామాన్య ప్రజలు ఊహించలేకపోతున్నారు. ప్రభుత్వాలు కూడా గతంలో జరిగిన కష్ట, నష్టాలను అంచనా వేయడంలో లోపభూయిష్టత స్పష్టంగా కనబడుతుంది. గత అనుభవం నేర్పిన పాఠం పట్ల ప్రభుత్వం ఉదాసీనత వలన ప్రస్తుతం విజృంభిస్తున్న కరోనా మహమ్మారి ఎదుర్కోవడానికి ప్రభుత్వం వద్ద ముందు జాగ్రత్త చర్యలు తక్కువగా ఉండటం వలన ఈసారి కరొనా విలయ తాండవం చేస్తే పూర్తి నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రజల్లో ఆందోళన కనిపిస్తుంది. ప్రజలు కూడా ప్రభుత్వం హెచ్చరికలు సూచనలు పట్టించుకోకుండా విచ్చలవిడిగా భయం లేకుండా ముక్కు, మూతికి కనీసం మాస్క్ కూడా ధరించపోవడం, సామాజిక మధ్య దూరం కూడా పాటించకుండా ప్రజలు వ్యవహరిస్తుండడంతో కరొనా వ్యాధి అతి వేగంగా వ్యాప్తి చెందుతుంది. మొదటి విడత వ్యాక్సిన్ పూర్తి కాకముందే రెండవ దశ కరోనా విజృంభించడం ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి జిల్లాలోనూ వందల సంఖ్యలో కోవిడ్ కేసులు నమోదు కావడంతో పాటు మరణాల సంఖ్య కూడా అంతే స్థాయిలో ఉండటం ఆందోళనకరంగా ఉంది. ఈ పరిస్థితిని గమనిస్తున్న సామాన్య ప్రజలు కరోనాతో పోరాడుతూ జీవనాన్ని కొనసాగించడానికి అష్ట కష్టాలు పడవలసి వస్తోంది. చిరు వ్యాపారస్తులు, ప్రైవేటు ఉద్యోగస్తులు, కాంట్రాక్టు పనులపై ఆధారపడిన కూలీలు ఈసారి లాక్ డౌన్ ఆంక్షలతో తమ జీవితాలను పూర్తిస్థాయిలో దెబ్బతీస్తుందని ఆందోళన చెందుతున్నారు. నూటికి 90 శాతం మంది ప్రజలు, వివిధ పనులపై జీవిస్తున్న కూలీలు, చిరు వ్యాపారులు లాక్ డౌన్ విధించకుండా కరొనా వ్యాధిని అరికట్టాలని కోరుతున్నారు.


– వాసిలి సురేష్
9494615360

# చిగురాకు మాసపత్రిక ను ప్రారంభించిన మంత్రి

బాలపూర్, మే 04, ప్రజాపాలన ప్రతినిధి:రాజకీయ రంగాలలో రాణిస్తూ , ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్న అమ్మ అని పిలిస్తే పలికే మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మహేశ్వరం నియోజకవర్గలోనీ ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆని జిల్లా కార్పొరేషన్, మున్సిపాలిటీ కార్యకర్తలు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని టిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు చిగురాకు మాస పత్రిక ను మంత్రి చేతుల మీదగా తన నివాసంలో ప్రారంభించారు. ప్రతి ఒక్కరు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ డివిజన్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి . కరోనా మహమ్మారి నేపథ్యంలో ప్రజలను ఆదుకుంటూ ప్రభుత్వం నుంచి వచ్చే నీధులను సక్రమంగా అందజేయడంలో సబితమ్మకు సాటి లేరు అని కొనియాడారు. అన్ని మతాలకు సమ ప్రాధాన్యమిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ , అదేవిధంగా సీఎంఆర్ఎఫ్ పేదలకు అండగా నిలుస్తున్న, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వం నుంచి ప్రజలకు నేరుగా నిధులు చేరుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. సబితమ్మ ప్రజల గురించి 24 గంటలు ఆలోచించే విధానంలో చిగురాకు మాస పత్రిక లో క్లుప్తంగా వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న



అభివృద్ధి పనులకు నిదర్శనంగా నిలుస్తుందని ఈ మాస పత్రిక నీ చెప్పారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్ధల చిన్న బీరప్ప, ధనలక్ష్మి రాజు, కార్పొరేషన్ టీఆర్ఎస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వరుణుడి భీభత్సం..కూలిన వృక్షం

వికారాబాద్ మే 04 ప్రజాపాలన బ్యూరో : సాధారణంగా వేసవిలో వచ్చే వర్షాలు భీభత్సానికి నాందీగా ఉంటాయని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తుప్పలి ఆనంద్ అన్నారు. మంగళవారం బలమైన ఈదురు గాలులు, వడగండ్లతో కురిసిన వర్షానికి మామిడి చెట్టుతో సహా పాఠశాల కాంపౌండ్ వాల్ కూలాయని ప్రజాపాలన బ్యూరోతో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల విద్యాభ్యాసానికి ఎలాంటి అవాంతరం రాకుండా కాంపౌండ్ వాల్ రక్షణ కవచంగా ఉండేదని పేర్కొన్నారు. సంబంధిత విద్యాధికారులు ప్రాథమిక పాఠశాలను సందర్శించి వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బి.శకుంతల, ఎస్ఎంసి చైర్మన్ మమత, ఉపాధ్యాయులు పరిశీలించారు.

## మండలంలో 49 మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వేములకొండ,వర్కట్ పల్లి,వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం 177 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 49 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హెూమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్ సుమన్ కళ్యాణ్ తెలిపారు.

## ముస్లింల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

**కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్**



మేడిపల్లి, మే4 (ప్రజాపాలన ప్రతినిధి) :ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏడాది చేపడుతున్న రంజాన్ కానుకలను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్లోని బీరప్పగడ్డ మసీదులో 300 మంది ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మస్జిద్ ఈ మునువార అధ్యక్షులు అజీజ్, ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, సభ్యులు మాక్బూల్ , రషీద్ , తౌసిమ్, హైదర్ , నూర్, జహిద్, ముస్తాక్, అజమ్ , మోయిన్, అల్తాఫ్.మరియు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ , ఇర్షద్ ఖాన్, మాస శేఖర్,అడ్వకేట్ జగన్ ,పుష్ప రాజ్,బింగి శ్రీనివాస్, బాలు, ఎన్. శ్రీకాంత్, , శ్యామ్ పాల్గొన్నారు.

## కరోనాతో మరో మహిళ మృతి



బెల్లంపల్లి మే 4 ప్రజా పాలన ప్రతినిధి:కరోనా మహమ్మారి అభం శుభం తెలియని మరో మహిళను పొట్టన పెట్టుకుంది. బెల్లంపల్లిలో నివాసముంటూ బెజ్జూర్ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న డబిల్పురం రాజేందర్ భార్య రాజేశ్వరి ( 45) కరోనాతో కన్నుమూసింది, గత పది రోజుల క్రితం కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ గా నిర్ధారణ కావడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించింది, ఆమె మరణవార్తతో నివాసం ఉంటున్న బెల్లంపల్లి లో విషాద చాయలు అలుముకున్నాయి.

## తడి పొడి చెత్తపై అవగాహనా సదస్సు

**ఎంపీడీఓ జయరాం..సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజి రెడ్డి**

పరిగి 4మే ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం, దోమ మండల కేంద్రం గ్రామపంచాయతీ పరిధిలో తడి పొడి చెత్త పై అవగాహన సదస్సు కార్యక్రమం ఎంపీడీఓ జయరాం, సర్పంచ్ కె రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిచటం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరు వేరుగా చేసి ఇవ్వాలని, గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన ట్రాక్టర్ లో వేయాలని గ్రామస్తులకు సూచించారు. అల్లాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి రోజు ఇళ్ల నుంచి తడి పొడి చెత్త వేరుకు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. చెత్తను వేరు చేయడం ద్వారా తడి చెత్త నుండి ఎరువు తయారు అవుతుందని పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్వీయ నియంత్రణను పాటించండి

**అవసరం అయితే తప్పా బైటికి రాకండి**

**మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ మే 04, ప్రజాపాలన ప్రతినిధి:దేశ వ్యాప్తంగా కరోనా విరుచుకు పడుతున్న సమయంలో అందరూ కరోనా నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాస్క్ లేనిదే ఇంట్లో నుంచి బయటికి వెళ్ళరాదని సూచించారు. మీ కుటుంబ సభ్యులందరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. వివాహాలు శుభకార్యాల సీజన్ మొదలు కానున్న దృష్ట్యా వచ్చే 4 వారాలు కీలకం అని వైద్య శాఖ హెచ్చరిస్తున్నదని గుర్తు చేశారు. పేద ప్రజల ఇండ్లు చిన్నగాఉంటాయి ఒకే రూమ్ తో ఉంటాయి కాబట్టి ఎవరికైనా కుటుంబంలోని ఒక వ్యక్తికీ కరోనా సోకితే మిగతా కుటుంబమంతా వ్యాపిస్తుందని హెచ్చరించారు. దయచేసి మీ గ్రామంలో/ మీ కాలనిలో ఉన్న ప్రభుత్వ బిల్డింగులు,డ్వాక్రా సంఘాల భవనాలను పాఠశాల భవనాలలో ఐసోలెట్ అవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి గ్రామా సర్పంచ్ బాధ్యత తీసుకోవాలని కోరారు. దేశంలో, రాష్టంలో కరోనా విజృంభిస్తున్న సందర్భంగా హెల్తత్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఒక నెల పాటు సంపూర్ణ లక్డౌన్ ప్రకటించాలని పేర్కొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాములు యాదవ్ జన్మదిన వేడుకలు

బాలపూర్:(ప్రతినిధి) ప్రజాపాలన : సంతోషకరమైన వేడుకలు నలుగురికి పంచాలని దృక్పథం కలిగిన బిజెపి నేత మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కార్యవర్గ సభ్యులు అందెల జన్మదిన వేడుకలను పలువురు నేతలు కలిసి అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామం సమీపంలో ఉన్నటువంటి మాతృదేవోభవ అనాధ ఆశ్రమం అభాగ్యుల మధ్య బిజెపి నేతలు పలువురు కలిసి మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి శ్రీ రాములు యాదవ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ..... అందెల శ్రీరాములు యాదవ్ బి.జె.పి మహేశ్వరం నియోజకవర్గ ఇంఛార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గారికి మాతృదేవోభవ అనాధ ఆశ్రమం తరపున హృదయపూర్వక ఈ సంతోషకరమైన వేడుకలు నలుగురికి పంచాలని సంకల్పంతో పుట్టినరోజు వేడుకలను అనాధ





అభాగ్యుల మధ్య జరిపించారు.ఆశ్రమ వాసులందరికీ విశేష అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ.... అందెల శ్రీరాములు యాదవ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని ఆశీస్సులతో జీవితం నిత్యం ఆనందంగా,ఆరోగ్యంగా సుఖ,సంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరాలని మనసారా ఆశ్రమం తరుపున మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామునీ. అభాగ్యులకు సహాయ, సహకారములు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, రామోజీ అమితా శ్రీశైలం చారి, ప్రభు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య అధికారి స్వరాజ్యలక్ష్మి కి బీజేపీ నేతలు వినతి

బాలపూర్, మే 04, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా టెస్టులను, వ్యాక్సిన్ సెంటర్లను పెంచాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా బిజెపి నేతలు జిల్లా వైద్య అధికారి స్వరాజ్యలక్ష్మి కి వినతి సమర్పించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ పెంద్యాల నరసింహ్మ ఆధ్వర్యంలో జిల్లా వైద్య అధికారి స్వరాజ్య లక్ష్మి గారికి కరోనా వ్యాధి రెండవ స్టేజ్లో ఉంది. మీర్ పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోన టెస్టులు 70 మాత్రమే, వ్యాక్సిన్ 100 టీకాలు మాత్రమే ఇస్తున్నారు. దీని వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆన్లైన్లో కూడా నమోదు కావడం లేదు కరోన టెస్టులను వ్యాక్సిన్ సెంటర్ లను పెంచాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని జిల్లా వైద్య అధికారి గారికి వినతి పత్రం



సమర్పించారు. వైద్యాధికారి స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి. కార్పొరేటర్లు ముత్తంగి కరుణానిధి పసునూరి బిక్షపతి చారి. భీమ్ రాజ్. సోమేశ్వర్. అమర్నాథ్ రెడ్డి. నాగేష్. పాండు. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులను కరోన ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా గుర్తించాలి

**మేడ్చల్ మల్కాజగిరి జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్**



కూకట్‌పల్లి, మే 04, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులను కారోన ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలోని మధ్యప్రదేశ్, ఒడిశా, బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టును కరోన ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించాయని గుర్తుచేశారు. కరోనా పై పోరాటం లో వైద్య, పారిశుధ్య, పోలీసులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించిన విధంగానే నిత్యం విధి నిర్వహణలో కరోన వార్తలను సేకరిస్తున్న జర్నలిస్టులను సైతం ఫ్రంట్ లైన్ కరోన వారియర్స్ గా గుర్తించాలని డిమాండ్ చేశారు. విధినిర్వహణలో భాగంగా జర్నలిస్టులు కరోన వార్తలను సేకరిస్తూ కరోన బారిన పడుతున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 26 మంది జర్నలిస్టులు కరోనా బారిన పడి మృతి చెందారని తెలిపారు. అనేకమంది కరోనా బారిన పడి చికిత్స పొందుతున్నారని, వీరికి ప్రభుత్వం మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కరోన తో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టును కరోన ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి ప్రత్యేకమైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యావపురం రవి , ట్రెజరర్ మండపాక కళ్యాణ్ చక్రవర్తి , కమిటీ సబ్యులు పాల్గొన్నారు .

## అంబులెన్స్ యాజమాన్యాల ఆగడాలు అడ్డుకోండి

**కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రత్యక్ష నరకం చూపిస్తున్న అంబులెన్స్ యాజమాన్యాలు**

**నిమిషాల చొప్పున వేల రూపాయల వసూళ్లు వారి ఆగడాలను అరికట్టాలని యండిఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధు డిమాండ్**



పటాన్‌చెరు, మే 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న కోవిడ్ రోగుల పట్ల అంబులెన్సులు యాజమాన్యాలు వ్యవహరిస్తున్న వైఖరి పట్ల యండిఆర్ ఫౌండేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాణాపాయ పరిస్థితుల్లో మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రులకు వెళ్లేందుకు రోగులు అంబులెన్స్ లను ఆశ్రయిస్తే నిమిషాలకు వేల రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,అంబులెన్స్ యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి రోగుల పట్ల యమదూతల వ్యవహరించడం సిగ్గుచేటు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు.

## ఐసోలేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన సుమలత

మల్లాపూర్, ఏప్రిల్ 04 (ప్రజాపాలన ప్రతినిధి) : మల్లాపూర్ మండలం సాతరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కోవిడ్- 19 బాధితుల కోసం 4 పడకల ఐసోలేషన్ కేంద్రాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కరోనా ఉధృతంగా వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా ఎవరికైనా కరోనా వచ్చిన వారి ఇంటి వద్ద వసతులు సౌకర్యవంతంగా లేనిచో ఈ గదులను ఉపయోగించుకోవాలని కోరుతూ, కరోనా వచ్చిందని ప్రజలెవరూ ఆందోళనకు గురికావద్దని అన్నారు. ప్రతి ఒక్కరు మాస్కు ధరించి, భౌతిక దూరం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గున్నల శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, వార్డుసభ్యులు, కార్యదర్శి, కరిబార్ రమేష్, యువజన సంఘాలా సమితి జిల్లా అధ్యక్షులు బొడ్డు రాజేష్, రాజాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కరోన కట్టడికి స్వీయ నిర్బంధమే శరణ్యం

## ఇంట్లో ఐసోలేషన్ సదుపాయం లేని వారికి ఆసుపత్రులు

## పల్స్ ఆక్సీ మీటర్ ద్వారా ఆక్సీజన్ స్థాయులు తెలుసుకొనుట

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు. ఆనంద్

వికారాబాద్ మే 04 ప్రజాపాలన బ్యూరో : కరోనాను కట్టడి చేయాలంటే స్వీయ నిర్బంధమే శరణ్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ప్రతి ఒక్కరు మాస్కు ధరించి భౌతిక దూరం పాటించాలని సూచించారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్లమ్మ హనుమంతు, ఉపసర్పంచ్ నజీమున్నీసా గఫార్, కార్యదర్శి మధుకర్ రెడ్డిల ఆధ్వర్యంలో కరోన తీవ్రతను పరిశీలించుటకు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రపంచ మానవాళికే కోవిడ్ 19 ఒక ప్రశ్నగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ప్రజలు స్వీయనిర్భందం ఒక్కటే మార్గమని హితవు పలికారు. ప్రజలు ఎవరు కూడా భయ బ్రాంతులకు గురికావొద్దని భరోసా కల్పించారు. ఎవరికైనా కరోనా పాజిటివ్ వచ్చి ఇంట్లో సదుపాయం లేకపోతే వికారాబాద్ జిల్లా కేంద్రంలోని లిఅనంతగిరిలి, లిమహావీర్ హాస్పిటల్, లిసాయి డెంటల్ కళాశాలలో ప్రభుత్వం తరపున తగిన సదుపాయాలు చేశామన్నారు.పల్స్ ఆక్సీ మీటర్ సహాయంతో మన శరీరంలో ప్రాణ వాయువు స్థాయిని ఎలా తెలుసుకోవాలో అవగాహన కల్పించారు. కరోనా వ్యాక్సిన్ రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే టీకా ఇస్తున్నారని, దాని పై ఏఎన్ఎం లకు, పంచాయతి సెక్రటరీలకు వ్యాక్సిన్ రిజిస్ట్రేషన్ కోసం గ్రామ ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. రిజిస్ట్రేషన్ తెలియని వాళ్ళకి సిబ్బంది సహాయపడాలన్నారు.ప్రజలందరు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకళ, మండల పార్టీ అధ్యక్షుడు కమాల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, జిల్లా వైద్యాధికారి సుధాకర్ షిండే, డిఎస్ఒ అరవింద్ కుమార్, మెడికల్ ఆఫీసర్ ప్రశంస, ఎంపిఒ నాగరాజు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు గయాజ్, మాజీ జెడ్పీటీసీ నర్సింలు, నాయకులు హన్మంతు, గఫర్, ప్రభాకర్ రెడ్డి, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామంలో సోమవారం మృతి చెందిన బట్టు వీరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఫైళ్ల ఫౌండేషన్ ద్వారా 5 వేల రూపాయలను ఎంపిటిసి తుమ్మల వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండు శేఖర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలిమినేటి సత్యనారాయణ మండల నాయకులు బట్టు సాయి,మాసంపల్లి శ్రీరాములు,గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల స్వామి,కార్యదర్శి బట్టు నవీన్,లక్ష్మణ్,మాసంపల్లి సత్యనారాయణ,పావిరాల యాదయ్య,మునగాల ఎల్లయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ నిబంధనలు పాటించి..

## కరోనా నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి



పాలేరు మే 4 (ప్రజాపాలన ప్రతినిధి) కోవిడ్ నిబంధనలు పాటించి.... కరోనా నుంచి కాపాడుకోవాలని మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణరావు సూచించారు. మండలంలోని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం లో తన సొంత ఖర్చులతో మాస్కు, శానిటైజర్ల ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాస్కు విధిగా ధరించాలని సూచించారు. కరోనా ఉధృతి ఎక్కువ అవుతున్నందున్న ప్రజలు అప్రమతంగా ఉండాలని సూచించారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. చాలా మంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని, అది పద్ధతి కాదు అన్నారు. గంపులు గుంపులుగా ఉండకుండా భౌతికదూరం పాటించాలని సూచించారు. కరోనా మహమ్మారి పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కరోనా కట్టడికి ప్రభుత్వం కు ప్రజలు సహకరించాలని కోరారు. అత్యవసరం అయితే తప్ప ఇంటి నుంచి ఎవరూ బయటకు రావద్దని అన్నారు. స్వచ్చంద సంస్థలు గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మాస్కు, కానిటైజర్లను అందించాలని సూచించారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు కెసిఆర్ తీరును వ్యతిరేకించాలి



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మాజీ ఆరోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ చేసిన నేరం బిసిగా పుట్టడమేనా అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టాపర్ ప్రశ్నించారు.మంగళవారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులలో ఒకరిగా తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేసి తెలంగాణ వచ్చిన తర్వాత ఒక బిసి నాయకుడిగా రాష్ట్ర ప్రజలకు ఎంతో సేవ చేసిన మాజీ ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ ను మంత్రి పదవి నుండి తొలగించడం ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మంత్రి మల్లారెడ్డి,నిరంజన్ రెడ్డి,పల్లా రాజేశ్వర్ రెడ్డిలు ఎన్నో భూకబ్జాలకు,అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చర్య తీసుకోకుండా బిసి,ఎస్సీ,ఎస్టీ,అణగారిన సామాజికవర్గాల నాయకులపై కెసిఆర్ నియంత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.ప్రభుత్వంలోని బిసి,ఎస్సి,ఎస్టి వర్గాలు కేసీఆర్ తీరును వ్యతిరేకించాలని ఆయన కోరారు.కెసిఆర్ కక్ష సాధింపు చర్యలను మానుకోకపోతే తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నుండి తీవ్ర వ్యతిరేకతను రుచి చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## సొంత ఖర్చులతో సోడియం

## హైపోక్లోరైట్ పిచికారి చేయిస్తున్న గోనె శ్రీకాంత్ ముదిరాజ్

మేడిపల్లి, మే4 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా వైరస్ వ్యాప్తి రెండో దశలో విజృంభిస్తున్న నేపథ్యంలో చిలుకానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ తమ సొంత ఖర్చులతో కరోనా నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డలో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు.ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ రెండోదశలో కరోనా మహామ్మారి మరింత వేగంగా వ్యాప్తి చెందుతున్న తరుణంలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రభుత్వాల కొవిడ్ నిబంధనలను పాటిస్తూరీ, ఇళ్లలో సురక్షితంగా ఉండాలని అవసరం ఉంటే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్ ధరించి, బహిరంగ ప్రదేశాల్లో ఖచ్చితంగా భౌతిక దూరం పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, పటేల్, చిలుకానగర్ డివిజన్ బిజైవైయం అధ్యక్షులు దప్పు దత్తసాయి, ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ గుప్తా, శ్రీనివాస్, సురేష్ ,రాజు, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఐరిష్ కు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించండి

### రెవెన్యూ అధికారులకు రేషన్ డీలర్లు, కార్డు హెూల్డర్ల విజ్ఞప్తి



బెల్లంపల్లి మే 04, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర వ్యాప్తంగా కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో రేషన్ కార్డు హెూల్డర్లు అయినా వినియోగదారులు సగానికిపైగా ఆధార్ లింకు చేసుకోకపోవడం వల్ల రేషన్ సరుకులు ఇవ్వడం, తీసుకోవడం ఇబ్బందిగా మారిందని రేషన్ డీలర్లు , కార్డు హెూల్డర్లు ఐరిష్ కు బదులు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని రెవెన్యూ అధికారులకు మండల రేషన్ డీలర్లు, కార్డు హెూల్డర్ల విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు బెల్లంపల్లి పట్టణం లోని రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు అందరూ మూకుమ్మడిగా రేషన్ ఇవ్వటం నిలిపివేసి వారు నిరసన తెలిపారు. అసలు కరోనా బాధితులు పెరుగుతున్న ఈ తరుణంలో ఐరిష్ ద్వారా రేషన్ ఇవ్వడం అటు వినియోగదారులు ఇటు రేషన్ డీలర్లు కరోనా బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున రేషన్ తీసుకోవడానికి వినియోగదారులు ఇవ్వడానికి డీలర్లు భయాందోళనకు గురవుతున్నారని కావున రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఐరిష్ ద్వారా కాకుండా వేరే ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించాలి

### -తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్



మంచిర్యాల మే 04, ప్రజాపాలన ప్రతినిధి:మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు గుర్తించిన విధంగానే జర్నలిస్టులను తెలంగాణ ప్రభుత్వం కూడా ఫ్రంట్లైన్ వారియర్స్ గా గుర్తించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూ జెఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేష్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా కరోనా వార్తలు సేకరిస్తూ వైరస్ బారిన పడుతున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 26 మంది జర్నలిస్టులు కరోనా వైరస్ బారినపడి మరణించారని.. అనేక మంది జర్నలిస్టులు వైరస్ బారిన పడి చికిత్స పొందుతున్నారని అన్నారు. చికిత్స పొందుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. కరోనా వైరస్ బారిన పడి మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టును ఫ్రంట్ లైన్ వారియర్స్ గుర్తించి మెరుగైన వైద్య చికిత్సలు అందేలా చూడాలని కోరారు.

## బోరు పంపు మరమ్మతులు చేయించిన 12వ వార్డు కౌన్సిలర్



బెల్లంపల్లి మే 04, ప్రజాపాలన ప్రతినిధి:బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కాల్ టెక్స్ ఏరియాలో బోరు బావిని మరమ్మత్తులు చేయించి నీటి సౌకర్యం కల్పించామని వార్డు కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ తెలిపారు. మంగళవారం నాడు బస్తీ ప్రజల విజ్ఞప్తి మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యవసరంగా మున్సిపల్ అధికారులతో మాట్లాడి రామకృష్ణ థియేటర్ వెనకాల వున్న బోరుబావిలో పాడై పోయిన నాలుగు పైపులను కొత్తవి మార్పించి నీటి సౌకర్యం కల్పించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ టిఆర్ఎస్ నాయకులు నెల్లి రమేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు, వార్డు ప్రజలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ ఎన్నో నెలలుగా పని చేయకుండా పోయిన బోర్ వెల్ ను బాగు చేయించి నీటి సౌకర్యం కల్పించినందుకు వార్డు కౌన్సిలర్ శ్రీలతకు మరియు టీ ఆర్ ఎస్ నాయకుడు నెల్లి రమేష్ కు మున్సిపల్ అధికారులకు సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సామజిక దూరంతో సంత.

పరిగి ,4 మే ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే సంతలో సామజిక దూరం పాటించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ కె రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం సంతలో కూరగాయల వ్యాపారులు తమ దుకాణాలను రెండు మీటర్ల దూరం మేరలో పెట్టుకునేలా ప్రతి వ్యాపారికి సున్నంతో బాక్స్ లు వేయించారు. కొనుగోలు దారులు కూడా దూరంగా ఉండి కూరగాయలు కొనుగోలు చేసేలా వ్యాపారస్తులను దూరం పాటించాలని కోరారు. అందుకు ప్రతి వారం లా కాకుండా మరింత స్థలాన్ని సంతకు కేటాహిచినట్లు సర్పంచ్ తెలిపారు. సంత రోజు వాహనాలన్నీ బైపాస్ రోడ్డు లో వెళ్లేలా చూడాలని సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చ%శీ%ద్రశేఖర్ పాల్గొన్నారు.




ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| సి.మోహన్ | క్యాతనపల్లి | 9849720940 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | మధిర రూరల్ | 7793953443 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |

# తిరునగరి-తిరునగరీయం

ప్రముఖ సాహితీ వేత్త, తెలుగు పండితుడు ,కవి తిలక,భారత్ భాషాభూషణ్, దాశరథి అవార్డు గ్రహీత డాక్టర్. తిరునగరి రామానుజయ్య వైకుంఠ సమారాధన (దశదిన కర్మ) మే 5 వ తేదీన హైదరాబాద్, డి.నగర్ చింతల్ , కుద్బుల్లాపూర్ లో జరుపుతున్నట్లుగా కుటుంబ సభ్యులు తెలియజేశారు.గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాదు కాచిగూడలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గత నెల అంటే ఏప్రిల్ 25న ఆదివారం రాత్రి 11 గంటలకు గుండెపోటుతో మరణించిన సంగతి అందరికీ తెలిసినదే.తిరునగరి మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు అని తాల్క ట్రస్టు (భరత్ కుమార్ మెమోరియల్ మాటూరు) సంస్థ సభ్యులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంప్రదాయం సంస్కారాన్ని ఆధునిక విలువలను మేళవించిపద్యాన్ని వచన కవితను సమ ఉజ్జీగా పండించిన తిరునగరి కవితా ధార చాలా గొప్పదని ఎంతో కాలంగా వారితో ఉన్న సంబంధాన్ని తలచుకుంటూ ఈ సందర్భంగా ఆయనను కొనియాడారు. రాజు మరణించే నొక తార రాలిపోయే,కవియు మరణించే నొక తార గగన మెక్కె. బలవీర శకతంతో తన రచనా ప్రస్థానాన్ని మొదలుపెట్టాడు. మట్టిని ప్రేమించి మనిషిని గుండెలకు హత్తుకొని మానవత్వాన్ని తన అక్షరాలతో నిరంతరం వెలిగించుకున్న తిరునగరి, పద్యం, వచనం, శతకం, గేయం వంటి సాహితీ ప్రక్రియలన్నిట్లో మనిషి తత్వానికి పట్టాభిషేకం చేశాడు. ప్రాచ్య, పాశ్చాత్య సిద్ధాంతాలను ఆపోశన పట్టిన తిరునగరిని దాశరథి భుజం తట్టి ప్రశంసించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈయన రాసిన తిరునగరీయం సమాజాన్ని విశ్లేషిస్తూ వచ్చిన ఎక్స్‌రే లాంటి పద్యకావ్యమని సినారె ప్రశంసించాడు. 'తిరు'లో సంప్రదాయాన్ని 'నగరి'లో నాగరికతను దాచుకున్న ఉత్తమకవి అని ఆచార్య దివాకర్ల వేంకటావధాని అభివర్ణించాడు. దాశరథితో 300కి పైగా సభలు పంచుకున్న తిరునగరికి మూడు తరాల కవులతో పరిచయం ఉంది.ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజపేట మండలం బేగంపేటకు చెందిన తిరునగరి సాహితీ సేవ చాలా గొప్పది. చాలా కాలం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడనిగా పని చేసి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. తన శిష్యులు అనేకులు ఎంతో ఎత్తుకు ఎదిగారని ఉన్నత పదవులు అధిరోహించారని వారిని తలచుకుంటు మురిసిపోయేవారు. తాల్క ట్రస్టు చేసే సాహిత్య కార్యక్రమాలకు ముగ్ధుడై ఆ సంస్థ ప్రచురించిన భావ కలువలుబీ జ్యోతిర్మయం మొదలగు కవితా సంపుటాల ఆవిష్కరణను స్వయంగా అధ్యక్షత వహించారు. తిరునగరి మరణవార్త విన్న ఆయన శిష్యులు, అభిమానులు, కవులు, కళాకారులు,సాహితి వేత్తలు అనేకులు శోక సముంద్రంలో మునిగిపోయారు. తిరునగరి యాదాద్రి-భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బేగంపేట గ్రామంలో జానకి రామక్క, శ్రీ మనోహర్ దంపతులకు 1945 సెప్టెంబర్ 24న జన్మించారు. ఉద్యోగ నిమిత్తం యాదాద్రి జిల్లా ఆలేరు పోచమ్మవాడలో స్థిరపడ్డారు. ప్రస్తుతం చింతల్ లోని గణేశ్ నగర్ లో విశ్రాంత జీవితం గడుపుతున్నారు. తిరునగరి జీవితం-సాహిత్యం అనే అంశం మీద ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో పరిశోధనలు జరిగాయి. తిరునగరి 'కొవ్వొత్తి, వసంతంకోసం, అక్షరధార, గుండెలోంచి, ముక్తకాలు, మాపల్లె, మనిషికోసం, వానా-వాడూ, ఈ భూమి, నీరాజనం, ప్రవాహిని, ఉషోగీత,



జీవధార, ఒకింత మానవత కోసం, యాత్ర, కొత్తలోకం వైపు, కిటికీలోంచి,
సముద్రమథనం కవితా సంపుటులను వెలువరించారు.
20కి పైగా పద్య, వచన కవితా సంపుటులు రచించాడు

1. బాలవీర (శతకం)
2. శృంగార నాయికలు (ఖండకావ్యం)
3. కొవ్వొత్తి (వచన కవితా సంపుటి)
4. వసంతం కోసం (వచన కవితా సంపుటి)
5. అక్షరధార (వచన కవితా సంపుటి)
6. తిరునగరీయం-1 (పద్య సంపుటి)
7. గుండెలోంచి (వచన కవితా సంపుటి)
8. ముక్తకాలు (వచన కవితా సంపుటి)
9. మా పల్లె (వచన కవితా సంపుటి)
10. మనిషి కోసం (వచన కవితా సంపుటి)
11. తిరునగరీయం-2 (పద్య సంపుటి)
12. వాని - వాడు (వచన కవితా సంపుటి)
13. ఈ భూమి (వచన కవితా సంపుటి)
14. నీరాజనం (పద్య కవితా సంపుటి)
15. ప్రవాహిని (వచన కవితా సంపుటి)
16. ఉషోగీత (వచన కవితా సంపుటి)
17. జీవధార (పద్య కవితా సంపుటి)
18. ఒకింత మానవత కోసం (వచన కవితా సంపుటి)
19. యాత్ర (వచన కవితా సంపుటి)
20. కొత్తలోకం వైపు (వచనకవితాసంపుటి).

వివిధ పత్రికలలో వెయ్యికిపైగా సాహిత్య వ్యాసాలు, విమర్శలు రాశాడు:-

1. ఆలోచన (జనధర్మ 1980-85)
2. తిరునగరీయం (అగ్రగామి వారపత్రిక 1970 నుండి ఇప్పటిదాకా)
3. పద్య సౌరభం (ఆంధ్రప్రభ చిన్నారి' 1990-92)
4. లోకాభిరామాయణం (పద్మశాలి మాసపత్రిక 1995 నుండి ఇప్పటి దాకా)
5. లోకాలోకనం (ఆం.ప్ర. చాత్తాద శ్రీవైష్ణవ వార్త, 1999 నుండి ఇప్పటి దాకా)

తిరునగరి అందుకున్న పురస్కారాలు:-

1. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఆం.ప్ర. ప్రభుత్వ సత్కారం (1975)
2. నల్లగొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా సత్కారం (1976,1978)
3. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పండిత సత్కారం (1992)
4. బి.ఎన్.రెడ్డి సాహిత్య పురస్కారం (1994)
5. ఆం.ప్ర. ప్రభుత్వ కళానీరాజన పురస్కారం (1995)
6. ఆం.ప్ర. ప్రభుత్వ విశిష్ట (ఉగాది) పురస్కారం (2001)
7. విశ్వసాహితి' ఉత్తమ పద్యకవి పురస్కారం (2003)
8. భారత్ భాష భూషణ్ (డాక్టరేట్) అఖిల భారత భాషా సాహిత్య సమ్మేళనం భోపాల్, మధ్యప్రదేశ్ (2003)
9. ఆటా (అమెరికా తెలుగు అసోసియేషన్) సత్యారం (2006)
10. ఆం.ప్ర. ప్రభుత్వ అధికార భాషా సంఘం సత్కారం (2006)
11. రాచమళ్ళ లచ్చుమ్మ స్మారక 'మాతృమూర్తి' అవార్డు, నల్గొండ (2008)
12. ప్రతిభా పురస్కారం 2012 - తెలుగు విశ్వవిద్యాలయం, 2014
13. వేదా చంద్రయ్య తెలంగాణ రాష్ట్ర స్థాయి పురస్కారం (2015)
14. పద్మశ్రీ ఎస్.టి. జ్ఞానానందకవి సాహిత్య పురస్కారం (2016)
15. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం దాశరథి పురస్కారం (2017)
16. గిడుగు తెలుగు భాషా పురస్కారం (2017)
17. సారిపల్లి కొండలరావు, యువకళావాహిని సాహిత్య పురస్కారం (2019)
18. ఆరాధన సాహిత్య పురస్కారం (2019)
19. అభినందన సినారె సాహిత్య పురస్కారం (2019)
20. డా. దాశరథి వంశీ జీవిత సాఫల్య సాహితీ పురస్కారం (2019)
21. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దాశరథి సాహితీ పురస్కారం - 2020, ఆగస్టు 15న ప్రగతి భవన్ లో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతులమీదుగా

1. హైదరాబాదులోని ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాల నుండి దాదాపు 100 లలిత, దేశభక్తి గీతాలు, కవితలు, ప్రసంగాలు ప్రసారమయ్యాయి.
2. ప్రైవేట్ ఆల్బమ్స్ కు భక్తిగీతాలు, ప్రబోధగీతాలు రాశాడు
3. వరంగల్ వాణి, ఆంధ్రపత్రికకు ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పనిచేశాడు.
4. ఆంగ్లం, హిందీ నుండి కవితలు, వ్యాసాలు అనువాదం చేశాడు.
5. 2002 నుండి 2005 వరకు, 2006 నుండి నల్లగొండ జిల్లా అధికార భాషా సంఘం సభ్యుడిగా ఉన్నాడు. %ళి6రి
6. తిరునగరి జీవితం-సాహిత్యం అన్న అంశాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో పరిశోధనలు జరిగాయి.

మా గురువు గారైన స్వర్గీయ శ్రీ తిరునగరి గారికి నివాలు అర్పిస్తున్నాను, వీరి పవిత్ర అత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి - జలాల్ మజీద్, అలేరు.

"జాతి గర్వించదగ్గ సాహితీవేత్త తిరునగరి సారు." - వెంకటేష్ దూడల ఆలేరు మాటల్లో ...

బడిదగ్గరే కాదు, నాకు ఇంటిదగ్గర కూడా సారే. ఎందుకంటే సారు వాళ్ళ ఇంటిదగ్గరే మా ఇల్లు ఉంది. అలా వస్తూ పోతూ ఉన్నప్పుడల్లా పిలిచి మరీ ఎన్నో విషయాలు చెప్పేవాడు. నేను హన్మకొండ గవర్నమెంట్ బి.ఈడి కాలేజీ లో చదివేటప్పుడు సారు గారి లితిరునగరీయంలి పద్యాలు ప్రతిరోజూ తీసుకెళ్లి అక్కడ ఒక దినపత్రిక ఉండేది, దానిలో ఇచ్చేవాడిని. తెల్లవారి దాని ప్రతులను తీసుకొచ్చి సారు కు ఇచ్చేవాడిని. ప్రతిరోజూ ఆ పద్యాలపై అభిప్రాయం ఆడిగేవాడు, వాటి భావాలను వివరించి చెప్పేవాడు. అవి నిజంగా సమాజానికి మార్గదర్శకంగా ఉండేవి. ఆ విధంగా సారు గారి కార్యక్రమాలలో భాగంగా ఉన్నందుకు గర్వంగా ఉండేది.నన్ను ఎంతగానో అభిమానించేవాడు. రచనలు చేయాలని ప్రోత్సహించేవాడు. ఆ కాలంలో దినపత్రికలకు లేఖలు రాయాలని ప్రోత్సహించి, వాటిని బాగున్నాయని ఎంతో మెచ్చుకునేవాడు.

సారుని నేను చివరగా కలిసింది లాస్ట్ ప్రపంచ తెలుగు మహాసభల్లోనే. ఎంతో ఆప్యాయంగా పలకరించాడు. వెంకటేశ్, నువ్వు ఎప్పటికైనా పి.హెచ్.డి చెయు అన్నాడు.. అది గుర్తొస్తే కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి.

వారు ప్రధానవక్త గా ఉన్న ప్రతి కార్యక్రమాన్ని మిస్ అవకుండా వెళ్ళేవాడిని. అద్భుతమైన వాగ్ధటిమ... స్పష్టమైన ఉచ్చారణ, అవసరమైనచోట ఇంగ్లీష్ కో మాట్లాడుతూ అనర్గళంగా, నిరంతరం సాగె గంగ ప్రవాహంలా ఆ ప్రసంగాలు మంత్రముగ్ధుల్ని చేసేవి. ఒక కార్యక్రమంలో సారు ని సన్మానించే అవకాశం కలిగింది. అది నా అదృష్టం.నన్నిడిగితే సారుకి రావాలిసినంత పేరు, ప్రఖ్యాతులు రాలేదేమో అనిపిస్తుంది. కాకపోతే సారు ఎన్నడు కూడా పేరు కోసం ప్రాకులాడలేదు. మనలాంటి లక్షలమంది హృదయాల్లో ఉన్నాడు.ఒక్కమాటలో చెప్పాలంటే లిఅద్భుత మనీషి మన సారు. బొమ్మకంటి బాలరాజు విశ్రాంత ఉపాధ్యాయుని మాటల్లో -నాకు విధ్యార్థి దశ నుండి కూడా కవులంటే చాలా ఇష్టం.అందుకే ప్రముఖ కవులు డాక్టర్ తిరునగరి,కవి సౌజన్య డాక్టర్ లింగంపల్లి రామచంద్ర జంట కవులు. మా గురువుకే గురువు తిరునగరి. మహాద్భుత కవిత్వాలు, రచనలు, పద్యాలు,పాటలు చాలా ఇష్టం. తిరునగరి మాటకు తిరుగులేదు.మాతృ భాష,జన్మ భూమి,జననీ సంస్కృతి,సాహిత్యం అనేక రచనలు చేశారు.తిరునగరి మా సతీమణి కి గురువు,ఆత్మీయ సామానులు. ఉద్యోగ విరమణ తరువాత కూడా నిరంతరం సాహిత్యంలోనే మునిగిపోయారు.చిరస్థాయిగా అందరి హృదయాలలో సాహిత్య రూపంలో సజీవంగా ఉంటాడు. ఆయనకు ఇవే మా శ్రద్ధాంజలి.

-ఉష శ్రీ తాల్క

## చేతికొచ్చిన పంట నేల పాలు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి

వికారాబాద్ మే 04 ప్రజాపాలన బ్యూరో : చేతికొచ్చిన మామిడి పంట అంతా నేల పాలయ్యిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక చేయూత అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ మండల పరిధిలోని మదన్ పల్లి, పులుసుమామిడి కామారెడ్డి గూడ, అత్త్వెల్లి తదితర గ్రామాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మామిడి రైతులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వివిధ పంటలకు గిట్టుబాటు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్రాప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పట్నం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వెంటనే తగిన న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి పాండు గౌడ్, జిల్లా నాయకులు అమారేందర్ రెడ్డి జిల్లా సంఘటన కార్యదర్శి శ్రీధర్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## లీజుకు ఇచ్చిన ప్రజా రైతు మార్కెట్ అక్రమంగా క్రమబద్ధీకరణ

జిన్నారం/ ఐడీఏ బొల్లారం, మే 04, ప్రజాపాలన ప్రతినిధి:నాటి తాహశీల్దార్, పంచాయతీ సిబ్బంది చేతివాటం. కోట్ల రూపాయల ప్రజా రైతుమార్కెట్ ఓ వ్యక్తికి ధారాదత్తం.లీజూకి ఇచ్చిన ప్రజా రైతు మార్కెట్ అధికారుల అలసత్వంతో ప్రజలకు ఉపయోగపడ వలసిన ఓ వ్యక్తి తన శ్రీమతి పేరిట,అలాగే తన పేరు మీద 59 జీవో కింద క్రమబద్ధీకరించి కోట్ల విలువైన స్థలాన్ని చేజిక్కించుకున్న వైనం, బొల్లారం పారిశ్రామిక వాడలోని సర్వే నెంబర్ 284 లో 2004 నంబర్ లో ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు 450 పట్టాలు అందజేశారు. అందులో మార్కెట్ కోసం 770 గజాల స్థలాన్ని కేటాయించింది. అందులో భాగంగా ప్రజలకు కు అందుబాటులో ఉండే విధంగా రైతు మార్కెట్ ను మార్చి ఎనిమిది 2011 లో ఆనాటి పంచాయితీ కార్యదర్శి ఆనంద్ మేరి , గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి ప్రజా రైతు మార్కెట్ పేరున 33 సంవత్సరాలు మన్నె రామకృష్ణ %ఎ/ శీ% శారద పేరు మీద లీజుకు ఇచ్చారు.లీజుదారులు ప్రజా రైతు మార్కెట్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి మే, 17 ,2011 లో ఆనాటి మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, పటాన్ చెరు శాసనసభ్యులు నందీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు.ఇది కేవలం మూడు నాలుగు నెలల తర్వాత లీజు దారుడు చేతులు ఎత్తేయడంతో నిరుపయోగంగా మారింది.ఎలాగైనా ప్రజారైతు మార్కెట్ ను తనే సొంత చేసుకోవాలని కుట్ర పన్నారు. బై నెంబర్ తో టాక్స్, లీజు దారుడుతో పంచాయతీ సిబ్బంది కుమ్మక్కు.

ప్రజా రైతు మార్కెట్ 9-83 కాగా పంచాయతీ సిబ్బంది లీజు దారుడుతో తో కుమ్మక్కు అయి 9-83/1,9-83/2 లాగా మార్చి లక్షలాది రూపాయలు దండుకున్నారనే బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమ క్రమబద్ధీకరణ, మామ్మూలకు అధికారుల వత్తాసు.......

2014 లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న నిరుపేదలకు అరవై గజాలు లోపు ఉన్న వారికి 59 జీవో, వంద గజాలు ఆపైన ఉన్నవారికి 58 జీవో ఇచ్చారు.దీన్నీ ఆసరాగా తీసుకుని లీజు దారుడుతో అధికారులు కుమ్మక్కు అయి 33 సంవత్సరాలు లీజుకు ఇచ్చిన విషయాన్ని పక్కన పెట్టిన అవినీతికి తెరతీశారు.

2014 సంవత్సరం లోపు ప్రభుత్వ స్థలాల్లో ఇల్లను నిర్మించిన వారికే జీవో వర్తింపు..... 58,59 జీవో కింద 2014 సంవత్సరం లోపు ప్రభుత్వ స్థలాల్లో ఇల్లను నిర్మించిన వారికే తెలంగాణ ప్రభుత్వం క్రమబద్ధీకరణ వర్తిస్తుంది.కాని ఏప్రిల్ ఆరో తేదీ 2017లో మన్నె రామకృష్ణ తన శ్రీమతి పేరిట 490 గజాలు, తన పేరిట 300 గజాలు ఆనాటి తహశీల్దార్ శివకుమార్,అక్రమంగా మామూళ్లు దండుకుని లీజు ఇచ్చిన ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరించడం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే అనుమానం కలుగుతోంది అని స్థానికులు చెబుతున్నారు.బొల్లారం లో 58,59 జీవో కింద 1936 మంది క్రమబద్ధీకరణకు



దరఖాస్తు, కేవలం 799 మందికే క్రమబద్ధీకరణ.....బొల్లారం లో ని ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న నిరుపేదలు 58,59 జీవో కింద క్రమబద్ధీకరణ కోసం 1936 మంది దరఖాస్తు చేసుకున్నారు.కాని అధికారులు మాత్రం ముడుపులు ఇచ్చినవారికి మాత్రమే క్రమబద్ధీకరణ చేసి మిగిలిన వారికి ఇప్పటి వరకు క్రమబద్ధీకరించలేదు....ఓవైపు కేవలం 799 మందికి మాత్రమే క్రమబద్ధీకరించి, మిగిలిన 1137 మందికి ఎందుకు క్రమబద్ధీకరణ చేయలేదో ముడుపులు తీసుకుని క్రమబద్ధీకరిస్తున్నారని ఎవరికైనా ఇట్టే అర్థమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. 2 వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ.మాట్లాడుతూ 33 సంవత్సరాలు లీజుకు ఇచ్చిన ప్రజా రైతు మార్కెట్ ను ఏవిధంగా క్రమబద్ధీకరించారని దీనిపై పూర్తి స్తాయి విచారణ జరిపించాలని ఆమె అన్నారు,అలాగే 790 గజాల స్థలాన్ని క్రమబద్ధీకరించిన తహశీల్దార్ శివకుమార్ ను,బై నెంబర్లను కేటాయించిన ఆనాటి పంచాయితీ సిబ్బంది ని సస్పెండ్ చేయాలని, 790 గజాల స్థలాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ను స్థానిక ప్రజలు కోరుతున్నారని...దరఖాస్తు చేసుకున్న అందరికీ క్రమబద్ధీకరించాలి ఆమె డిమాండ్ చేశారు.. . దరఖాస్తు చేసుకున్న అందరికీ క్రమబద్ధీకరించాలి.కేవలం కొందరికి మాత్రమే చేసి మిగతా వారికి ఎందుకు చేయడంలేదు.తహశిల్దార్ శివకుమార్ ఉన్నప్పుడు అనేక అక్రమంగా క్రమబద్ధీకరణ చేశారు.సర్వే నెంబర్ 44లో 49 మంది దరఖాస్తు చేసుకున్నారు.ఇంతవరకు ఏఒక్కరికి చేయలేదు.బడా బాబు లకు మాత్రం ముడుపులు తీసుకుని క్రమబద్ధీకరించారని దీనిపై పూర్తి స్తాయి విచారణ జరిపించాలని, అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేస్తున్నాను.



# సమంత వెబ్ సిరీస్ ఎట్టకేలకు స్ట్రీమింగ్ కు సిద్ధం

అమెజాన్ ప్రైమ్ లో సూపర్ హిట్ అయిన ది ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ సీజన్ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. రెండవ సీజన్ లో సమంత కీలక పాత్రలో నటించిన కారణంగా సౌత్ ఆడియన్స్ లో కూడా ఆసక్తి నెలకొంది. ఈ వెబ్ సిరీస్ ను గత ఏడాది చివరి నుండి అదుగో ఇదుగో అంటూ వాయిదా వేస్తూ వచ్చారు. చివరకు ఫిబ్రవరిలో వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు తేదీ కూడా ప్రకటించారు. కాని కొన్ని కారణాల వల్ల వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ నిలిపి వేశారు. అప్పటి నుండి ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు సంబంధించిన వార్తలు వస్తూనే ఉన్నాయి. కారణం పై క్లారిటీ రాలేదు కాని జూన్ మొదటి లేదా రెండవ వారంలో ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు సంబంధించిన అధికారిక తేదీని ప్రకటించే అవకాశం ఉ ఒదని తెలుస్తోంది. ఈ వెబ్ సిరీస్ లో పాకిస్థానీ ఉగ్రవాది పాత్రలో సమంత కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల సమంత పుట్టిన రోజు సందర్భంగా దర్శకులతో ఆమె ఉన్న పొటోను విడుదల చేశారు. అందులో సమంత లుక్ చాలా మాసీగా సింపుల్ గా ఉంది. ఇన్నాళ్లు ఉగ్రవాది అంటూ వచ్చిన వార్తలు నిజమే అయ్యి ఉంటుందని ఆ ఫొటోను చూసిన తర్వాత అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ది ఫ్యామిలీ మ్యాన్




వెబ్ సిరీస్ 2 ను స్ట్రీమింగ్ చేసిన తర్వాత దర్శకులు రాజ్ మరియు డీకే ల ద్వయం తెలుగులో ఒక వెబ్ సిరీస్ ను రూపొందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారట. ప్రముఖ యంగ్ హీరో తో ఈ వెబ్ సిరీస్ ఉంటుందని అంటున్నారు. త్వరలోనే వెబ్ సిరీస్ కు ప్రకటన వస్తుందని అంటున్నారు. అంది కూడా అమెజాన్ ప్రైమ్ లోనే ఉంటుందనే ప్రచారం కూడా జరుగుతోంది. మొత్తానికి రాజ్ మరియు డీకేల దర్శకుల ద్వయం తెలుగు వెబ్ సిరీస్ కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు.

## తన ఫస్ట్ 'సాలరీ' ఎంతో చెప్పిన స్టార్ హీరోయిన్..!



దక్షిణాది కుర్ర హీరోయిన్లలో ఒకరు కీర్తి సురేష్.. మహానటి సినిమాతో ఒక్కసారిగా ఫేమ్ లోకి వచ్చినటువంటి అమ్మడు ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ బిజీ అయిపోయింది. అలాగే వరుసగా నటించిన సినిమాలను విడుదలకు సిద్ధం చేస్తోంది. చేతినిండా సినిమాలు కలిగిన కీర్తి.. ఓవైపు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూనే మరోవైపు హీరోల సరసన కూడా నటిస్తుంది. అయితే ఈ భామ నేనుశైలజ నేనులోకల్ మహానటి సినిమాలతో టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి పాపులారిటీ దక్కించుకుంది. అలా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిందో లేదో.. కీర్తి కొద్దికాలంలోనే తెలుగు కుర్రకారును ఫిదా చేసేసింది. ఇంతవరకు సినిమాల్లో ఎలాంటి స్కిన్ షో గాని గ్లామర్ రోల్స్ జోలికి వెళ్లకుండానే కీర్తి అవకాశాలను తన ఖాతాలో వేసుకుంటుంది. ప్రస్తుతం ఈ వయ్యారి చేతిలో సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన 'సర్కారు వారి పాట' నితిన్ సరసన 'పవర్ పేట' సినిమాలతో పాటు 'గుడ్ లక్ సఖి' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమా ఉంది. ఈ సినిమా త్వరలోనే విడుదల కాబోతుంది. ఇక ఈ విషయాలు పక్కన పెడితే కీర్తి మొదటి నుండి కూడా కాంట్రవర్సీలకు దూరంగా ఉంటూ వస్తుంది. తాజాగా అమ్మడు తాను తీసుకున్నటువంటి ఫస్ట్ శాలరీ గురించి ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. అయితే కీర్తి మాట్లాడుతూ.. తాను ఎప్పుడైనా ఏది సంపాదించినా తన తండ్రి చేతికే ఇచ్చేదాన్ని అంటోంది. అప్పట్లో నిర్మాతలు డబ్బులు కవర్ లో పెట్టి ఇచ్చేవారు. ఆ కవర్ తీసుకెళ్లి నేరుగా మా నాన్న చేతిలో పెట్టేదాన్ని. కనీసం అందులో ఎంత అమౌంట్ పెట్టారానేది కూడా చూసేదాన్ని కాదు. అయితే ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ చేసేటప్పుడు ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్నాను. అప్పుడు వారు 500/- రూపాయలు ఇచ్చారు. నాకు తెలిసి నేను తీసుకున్న ఫస్ట్ రెమ్యూనరేషన్ అదే. ఇక్కడ విషయం ఏంటంటే.. ఆ 500 కూడా తీసుకెళ్లి మా నాన్నకే ఇచ్చేసా." అని చెప్పుకొచ్చింది కీర్తి. ప్రస్తుతం అమ్మడు సూపర్ స్టార్ రజినీకాంత్ అన్నాతే సినిమాలో కీలకపాత్ర పోషిస్తుంది.

## రాకేష్ మాస్టర్ పై కేసు.. మనోభావాలు గాయపరిచాడట!



డ్యాన్స్ కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ పై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ దేవుడిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని తమ మనోభావాలు గాయపడ్డాయని కొందరు బంజారాహిల్స్ పోలీసులకు కంప్లైంట్ చేశారట. దీంతో రాకేష్ మాస్టర్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేసినట్టు సమాచారం. రాకేష్ మాస్టర్ యూట్యూబ్ చానల్ ద్వారా పలు అంశాలపై మాట్లాడుతుంటారు. ఈ క్రమంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. శ్రీకృష్ణుడిపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారట. దీంతో.. యాదవ హక్కుల పోరాట సమితి కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టుగా తెలిసింది. ఈ మేరకు.. పోలీసులు 295ఏ 298 సెక్షన్ల కింద కేసు నమోదుచేసినట్టు సమాచారం. అయితే.. రాకేష్ మాస్టర్ కూడా పలువురిపై అదే బంజారాహిల్స్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టుగా తెలిసింది. కృష్ణానగర్లోని తన ఇంట్లోకి కొందరు అక్రమంగా ప్రవేశించి దుర్భాషలాడారని బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదు చేసినట్టు సమాచారం. దీంతో.. పలు సెక్షన్ల కింది నిందితులపై కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది.

## 'మహేష్ - త్రివిక్రమ్' మూవీకి క్రేజీ టైటిల్..!



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు - దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో ముచ్చటగా మూడో సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. వీరి కాంబినేషన్ లో ఇదివరకు అతడు ఖలేజా సినిమాలు రూపొందాయి. కానీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకోలేకపోయాయి. ప్రస్తుతం త్రివిక్రమ్ అరవిందసమేత - అలవైకుంఠపురంలో సినిమాలతో.. అటు మహేష్ బాబు వరుసగా సూపర్ హిట్స్ తో ఉన్నాడు. ఇద్దరూ కూడా సూపర్ సక్సెస్ లో ఉండేసరికి వీరి కాంబినేషన్ పై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఎందుకంటే త్రివిక్రమ్ - మహేష్ కాంబో వెండితెర పై హిట్ కాకపోయినా బుల్లితెర పై మాత్రం సూపర్ సక్సెస్ అందుకుందని చెప్పాలి. ఎందుకంటే అతడు - ఖలేజా సినిమాలు టీవీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అయితే తాజాగా వీరి కాంబినేషన్ లో మరో సినిమా ప్రకటించే సరికి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. దాదాపు ఖలేజా సినిమా వచ్చి పదకొండు సంవత్సరాలు అవుతుంది. అయితే తాజా సమాచారం ప్రకారం.. ఈ కాంబినేషన్ మూవీ టైటిల్ ఇదే అంటూ పలు కథనాలు వైరల్ అవుతున్నాయి. ఇంతకీ ఆ టైటిల్ ఏంటంటే.. ఈసారి మహేష్ - త్రివిక్రమ్ సినిమాకు 'పార్థు' అనే పేరును పరిశీలిస్తున్నట్లు టాక్. అయితే ఈ టైటిల్ వెనకకూడా ఓ రీసన్ వినబడుతుంది. నిజానికి పార్థు అనేది వీరి ఫస్ట్ కాంబినేషన్ మూవీ అతడులో మహేష్ క్యారెక్టర్ పేరు. మరి ఇప్పుడు అదే పేరుతో సినిమా రాబోతుందా అని ఆశ్చర్యపోతున్నారు. అయితే అధికారికంగా ప్రకటించకపోయినా పార్థు అనే పేరునే మేకర్స్ ఫిక్స్ చేసారని ఇండస్ట్రీలో టాక్ నడుస్తుంది. మరి అసలు విషయం తెలియాలంటే ఇంకొంత కాలం వెయిట్ చేయాల్సిందే. ఈ సినిమాను హారిక అండ్ హాసిని క్రియేషన్స్ వారు నిర్మిస్తున్నారు.

## వకీల్ సాబ్ దర్శకుడితో నాయికల హోలీ సంబరం



తీవ్రమైన క్రైసిస్ లోనూ రిలీజైన పవన్ వకీల్ సాబ్ సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద కేవలం మూడు రోజుల్లోనే మెజారిటీ షేర్ రాబట్టింది. కోవిడ్ వల్ల థియేటర్లు మూత వేయడంతో చివరికి పంపిణీవర్గాలకు కొంత మేర నష్టాలు తప్పలేదు కానీ.. అనంతరం ఓటీటీ డీల్ రీడిజైన్ తో నిర్మాత దిల్ రాజు భారీగా లాభపడ్డారని కథనాలొచ్చాయి. అదంతా ఒకెత్తు అనుకుంటే ఈ చిత్రంలో నటించిన ముగ్గురు నటీమణులు అంజలి-నివేద- అనన్య నాగళ్ల తమ దర్శకుడు వేణు శ్రీరామ్ తో హోలీ సంబరం జరుపుకుంటున్న ఓ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ వీడియో నిజానికి అన్న చెల్లెళ్ల అనుబంధాన్ని గుర్తు చేస్తోంది. అలా రంగులు జల్లుకుంటూ నిజమైన ఆత్మీయానుబంధాన్ని పంచుకుంటున్న తీరు ఆకర్షిస్తోంది. వకీల్ సాబ్ చిత్రంలో ఆ ముగ్గురు భామల పాత్రలు కీలకం. ఆ ముగ్గురూ అనుకోని సమస్యలో చిక్కుకుంటారు. ఆ తర్వాత వకీల్ సాబ్ గా పవన్ ఎంట్రీతో ఏం జరిగింది? అనేదే ఈ సినిమా. మహిళల సమస్యలపై గొప్పగా తెరకెక్కిన చిత్రమిదని క్రిటిక్స్ ప్రశంసలు కురిపించారు. బాలీవుడ్ పింక్ కి.. కోలీవుడ్ రీమేక్ %--%నేర్కొండ పార్వై%--% కి భిన్నంగా టాలీవుడ్ లో వకీల్ సాబ్ చిత్రాన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో తెరకెక్కించి మెప్పించగలిగిన గొప్ప దర్శకుడిగా వేణు శ్రీరామ్ కితాబు అందుకున్నారు. ఈ విజయంతో అతడికి బన్నీ తిరిగి ఆఫర్ ఇస్తున్నారని సమాచారం. ఐకన్ చిత్రానికి వేణు శ్రీరామ్ రీవర్క్ చేసే అవకాశం దక్కనుందన్న సమాచారం ఉంది.



## మాస్ రాజా మూవీ వాయిదా..!

టాలీవుడ్ మాస్ రాజా రవితేజ.. ప్రస్తుతం ఫుల్ జోష్ లో 'ఖిలాడి' సినిమా చేస్తున్నాడు. దాదాపు నాలుగు ఫ్లాప్ మూవీస్ తర్వాత క్రాక్ అనే సూపర్ హిట్ పడేసరికి మాస్ రాజా మాములు స్పీడ్ లో లేడు. కరోనా కారణంగా అందరు హీరోలు తమ సినిమాలని రిలీజ్ చేసేందుకు వెనకాముందు అవుతున్న తరుణంలో క్రాక్ మేకర్స్ ధైర్యంగా సినిమా రిలీజ్ చేశారు. 50% అక్యూపెన్సీలో సినిమా రికార్డు వసూళ్లు సాధించింది. క్రాక్ విజయంతో టాలీవుడ్ లో మిగతా సినిమాలకు కూడా ధైర్యం లభించి రిలీజ్ చేశారు.. హిట్స్ అందుకున్నారు. ప్రస్తుతం కరోనా ఉధృతి పెరిగే సరికి ఇండస్ట్రీలో సినిమా షూటింగ్స్ నిలిచిపోయి సినిమా రిలీజ్ డేట్స్ వాయిదా పడిపోయాయి. అయితే తాజాగా మాస్ న్యూ మూవీ "ఖిలాడి" కూడా అదే బాటలో వెళ్ళింది. సినిమా రిలీజ్ డేట్ వాయిదా పడినట్లు ఇటీవలే మేకర్స్ అధికారికంగా తేల్చిచెప్పేసారు. నిజానికి కరోనా సమయం అయినప్పటికీ మాస్ రాజా 'ఖిలాడి' మూవీ మే 28న రిలీజ్ కాబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. కానీ దేశవ్యాప్తంగా సినిమా ఇండస్ట్రీలు నిలిచిపోయి.. షూటింగ్స్ జరగట్లేవ్ కాబట్టి ఖిలాడి కూడా వాయిదా సినిమాల జాబితాలో చేరింది. మరి ఎప్పుడు అనేది తెలియలేదు కానీ త్వరలోనే రిలీజ్ చేయనున్నారట. ఫుల్ లెన్త్ యాక్షన్ ఖిలాడి మూవీని డైరెక్టర్ రమేష్ వర్మ తెరకెక్కిస్తుండగా.. డింపుల్ హయాతి - మీనాక్షిచౌదరిలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే సినిమా టీజర్ ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొల్పింది. చూడాలి మరి త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తారేమో.. కానీ ఇండస్ట్రీలో మాత్రం జులైలో రిలీజ్ కాబోతున్నట్లు టాక్.

## డిజిటల్ రిలీజ్ కాబోతున్న 'రాధే'.. ఎందులో అంటే?

బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రస్తుతం విడుదలకు సిద్ధమైన తన సినిమా రాధే గురించి టెన్షన్ పడుతున్నాడు. కానీ ఇటీవలే ఆయన నటించిన లేటెస్ట్ మూవీ రాధే విడుదల పై సోషల్ మీడియా పరంగా క్లారిటీ ఇచ్చేసాడు. వాస్తవానికి రాధే మూవీ గతేడాది విడుదల కావాల్సింది. కానీ అప్పుడు కరోనా కారణంగా సినిమా వాయిదా పడింది. అయితే రాధే మూవీ థియేట్రికల్ అండ్ నాన్ థియేట్రికల్ హక్కులను జీ గ్రూప్ సొంతం చేసుకుంది. ఈ 'రాధే ది మోస్ట్ వాంటెడ్ భాయ్' సినిమా గురించి ఆ మధ్యలో సినిమా ఖచ్చితంగా థియేటర్లలో మాత్రమే విడుదల అవుతుందని స్వయంగా క్లారిటీ ఇచ్చాడు సల్లు భాయ్. కానీ కరోనా వాటన్నిటికీ బ్రేక్ వేసేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కరోనా సెకండ్ వేవ్ లక్షల సంఖ్యలో జనాలను హాస్పిటల్ పాలుచేస్తోంది. అందుకే సినిమా థియేటర్స్ మూసివేస్తున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మరి మే నెలలో ఈద్ ఫెస్టివల్ ఉంది. అప్పటికల్లా థియేటర్స్ తెరచుకుంటాయానే గ్యారంటీ లేదు. ఎందుకంటే థియేటర్స్ ఓపెన్ అవ్వాలంటే కరోనా పోవాల్సిందే. ఇప్పట్లో ఆ వాతావరణం కనిపించడం లేదు. అందుకని సల్మాన్ తాజాగా రాధే మూవీ ఈద్ రోజున డిజిటల్ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించాడు. రాధే ది మోస్ట్ వాంటెడ్ భాయ్.. మూవీ మే 13న ఈద్ సందర్భంగా 'జీ ప్లెక్స్'లో 'పే పర్ వాచ్' పద్ధతిలో అందుబాటులోకి రానుంది. ఇటీవలే సెన్సార్ ముగించుకున్న ఈ యాక్షన్ డ్రామా మూవీ యూ/ఏ సర్టిఫికెట్ సొంతం చేసుకుంది. అలాగే సినిమా నిడివి కూడా 114 నిముషాలు ఉన్నట్లుగా సమాచారం. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం సల్మాన్ కత్రినాతో కలిసి 'టైగర్-3' సినిమా చేస్తున్నాడు. కానీ ప్రస్తుతం కత్రినా కరోనా బారినపడింది. మరి ఈ లెక్కన ఇప్పట్లో సల్మాన్ సినిమాలు పట్టాలెక్కడం గగనమే. మరి రిలీజ్ కాబోతున్న రాధే సినిమాకు ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా దర్శకత్వం వహించాడు. చూడాలి మరి ఇలాంటి క్లిష్ట సమయంలో రాధే భాయ్ ఎలా అలరిస్తాడో..!







Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989